PEOPLES DAIRY
# పీపుల్స్ డైరీ
RNI NO: TEL/TEL/2009/28544
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

WANTED
రిపోర్టర్స్ కావలెను
తెలుగు రాష్ట్రాల్లో పీపుల్స్ డైరీ దినపత్రికలో పనిచేయుటకు మండలాలు, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావలెను.
తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు కలిగిన అభ్యర్థులు క్రింది నెంబర్‌లలో సంప్రదించండి.
Cell : 9493019044, 9618509859

సంపుటి : 15 | సంచిక : 218 | Vol : 15 | Issue : 218 | Editor : KONDAPARTHI KIRAN | CELL : 9493019044 | కరీంనగర్, బుధవారం 7 జనవరి 2026 | Karimnagar, Wednesday 7 January 2026 | TELANGANA & ANDHRA PRADESH | పేజీలు : 08 | వెల రూ : 4-00 | Pages : 08 | Price : 4-00

## బంపర్ ఆఫర్



- ప్రభుత్వ ఉద్యోగులకు ఈవీల కొనుగోళ్లపై 20 శాతం డిస్కౌంట్
- అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రకటన

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని ప్రోత్సహించేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాబోయే రోజుల్లో రవాణా వ్యవస్థలో భారీ మార్పులు రానున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో ప్రకటించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఈవీ వాహనాల కొనుగోలుపై ప్రత్యేక రాయితీలు కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఈవీ పాలసీలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే ప్రభుత్వ ఉద్యోగులకు 20 శాతం డిస్కౌంట్ ఇవ్వాలని తయారీ కంపెనీలను ప్రభుత్వం కోరిందన్నారు. ఇది ఉద్యోగులకు ఆర్థికంగా భారీ ఊరటనిచ్చే అంశమని చెప్పారు. కేవలం ఉద్యోగులకే కాకుండా, ప్రభుత్వ విభాగాల్లో కూడా 25 నుంచి

(మిగతా 2లో...)

## ప్రభుత్వ ఉద్యోగులందరికీ
# రూ.కోటి వరకు బీమా

- త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు యోచన
- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం కీలక ప్రకటన

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఇది ఊరటనిచ్చే న్యూసే. ప్రతి ఉద్యోగి భద్రతకు భరోసా కల్పిస్తూ.. రాష్ట్రంలోని అన్ని శాఖల సిబ్బందికి ఏకంగా రూ. 1 కోటి విలువైన ప్రమాద బీమా కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మంగళవారం శాసనసభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం సింగరేణి, విద్యుత్ శాఖ కార్మికులతో ప్రారంభమైన ఈ భారీ బీమా పథకాన్ని.. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని విభాగాలకు వర్తింపజేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

ప్రతి ఉద్యోగి భద్రతా హక్కును కాపాడటమే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సింగరేణి కార్మికులకు, డిస్కమ్స్‌లో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులకు ఈ రూ. 1 కోటి ప్రమాద బీమా సౌకర్యాన్ని

(మిగతా 2లో...)



## జిల్లాల పునర్వ్యవస్థీకరణ
# చేపడతాం..



- మండలాలు, రెవెన్యూ డివిజన్లను కూడా మార్చుతాం
- గత ప్రభుత్వం అశాస్త్రీయంగా విభజన చేశారు
- మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు..

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణలో గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజన అశాస్త్రీయంగా ఉందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అసెంబ్లీలో పేర్కొన్నారు. ప్రజల విజ్ఞప్తులను పక్కనబెట్టి.. కేవలం రాజకీయ ప్రయోజనాలు మరియు అదృష్ట సంఖ్యల ఆధారంగా మండలాలను, డివిజన్లను ఏర్పాటు చేశారని విమర్శించారు. దీనివల్ల ఒకే నియోజకవర్గం పరిధిలోని మండలాలు వేర్వేరు జిల్లాల్లో కలిసి ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ లోపాలను సరిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సమగ్ర పునర్వ్యవస్థీకరణ చేపడతామని హామీ ఇచ్చారు.

(మిగతా 2లో...)



## సోనియా గాంధీకి
# అనారోగ్యం..

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** దేశ రాజధానిలో విపరీతంగా పెరిగిపోయిన వాయు కాలుష్యం కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ఆరోగ్యంపై ప్రభావం చూపింది. గత కొంతకాలంగా శ్వాసకోస సంబంధిత సమస్యతో ఇబ్బంది పడుతున్న ఆమె.. సోమవారం రాత్రి ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం 79 ఏళ్ల వయసు కల్గిన సోనియా గాంధీ.. వాతావరణ మార్పుల వల్ల కలిగే ఇన్‌ఫెక్షన్ల దృష్ట్యా ముందు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆమెకు ప్రముఖ చెస్ట్ ఫిజీషియన్ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు జరుగుతున్నాయి. ఆమె ఆరోగ్య

(మిగతా 2లో...)



## కేంద్ర మాజీ మంత్రి
# సురేష్ కల్మాడీ కన్నుమూత

### 81 ఏళ్ల వయసులో అనారోగ్యంతో మృతి

**పీపుల్స్‌డైరీ–పూణె :** భారత రాజకీయాల్లో, క్రీడా పాలనా విభాగంలో దశాబ్దాల పాటు తిరుగులేని నాయకుడిగా వెలిగిన సురేష్ కల్మాడీ (81) ప్రస్థానం ముగిసింది. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న ఆయన.. మంగళవారం తెల్లవారుజామున పుణేలో తుదిశ్వాస విడిచారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో పైలట్‌గా ౖరీర్ ప్రారంభించి.. కేంద్ర మంత్రిగా ఎదిగిన కల్మాడీ ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకం. ముఖ్యంగా పుణే నగరాన్ని ఆధునిక అభివృద్ధి బాటలో

(మిగతా 2లో...)

## పంజాబ్‌లో 15 ఏళ్ల బాలుడి అరెస్ట్

ఇంకా ఎంతమంది ఉన్నారనేదానిపై విచారణ

# పిల్లలతో ఐఎస్ఐ గూఢచర్యం!




**పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ :** పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ఇప్పుడు మైనర్ భారతీయ పిల్లలను లక్ష్యంగా చేసుకుంటోంది. గూఢచర్యం ఆరోపణలపై పఠాన్‌కోట్ పోలీసులు 15 ఏళ్ల బాలుడిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆ బాలుడు గత ఏడాది కాలంగా పాకిస్తాన్‌లోని ఐఎస్ఐ నిర్వాహకులకు భారతదేశం గురించి సున్నితమైన, ముఖ్యమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. పక్కా సమాచారంతో బాలుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పంజాబ్‌లోని ఇతర

(మిగతా 2లో...)



## ఆ పథకాల సబ్సిడీ రావడం లేదా?

### లబ్ధి అందని వారికి ప్రభుత్వం మరో అవకాశం

### చిరునామా మారినవారు, కొత్త రేషన్‌కార్డు వచ్చినవారికి అప్‌డేట్ చేసుకోండి

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణలో గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు అర్హులై ఉండి.. ఇప్పటికీ లబ్ధి పొందని వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. గతంలో దరఖాస్తు చేయని వారు లేదా దరఖాస్తులో తప్పులున్న వారు ఇప్పుడు నేరుగా తమ సమీపంలోని ఎంపీడీఓ (ప్రూణూ) లేదా మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకోసం ప్రత్యేకంగా ప్రజా పాలన అధికారులను ప్రభుత్వం నియమించింది. ప్రజా పాలనలో అందిన సుమారు 1.25 కోట్ల దరఖాస్తులను ఇప్పటికే పరిశీలించారు. చిరునామా మారిన వారు లేదా కొత్త రేషన్ కార్డు ఉన్నవారు కూడా ఈ కార్యాలయాల్లో వివరాలు అప్‌డేట్ చేసుకోవచ్చు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ అందించనున్నారు.

(మిగతా 2లో...)



## ఫిబ్రవరి 1 ఆదివారం నాడు
# కేంద్ర బడ్జెట్!

### 9వ సారి పద్దును ప్రవేశపెట్టనున్న నిర్మలమ్మ

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** భారత పార్లమెంటరీ చరిత్రలో తొలిసారి ఒక విశేషం నమోదు కాబోతుంది. ఇప్పటికే 8 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ నిలిచిన క్రమంలో.. మరో అరుదైన రికార్డ్‌కు ఆమె సిద్ధమయ్యారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికిగాను ఆమె 9వ సారి పద్దును ప్రవేశ పెట్టబోతున్నారు. అది కూడా ఆదివారం నాడు ఈ సారి బడ్జెట్ ఉభయ సభల ముందుకు రానుంది.

2026–27ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సాధారణ బడ్జెట్‌ను పార్లమెంటరీ సంప్రదాయాల ప్రకారం ఫిబ్రవరి 1నే ప్రవేశపెట్టబోతున్నారు. 2017 నుంచి ఈ సంప్రదాయం ప్రారంభమైంది. సాధారణ బడ్జెట్ ప్రవేశపెట్టే తేదీలో పెద్ద మార్పును 2017 లో చేశారు. అంతకు, సాధారణ బడ్జెట్ ఫిబ్రవరి చివరి రోజున ప్రవేశపెట్టేవాళ్లు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం నుంచి వచ్చే నిధులను అంచనా వేసి ఆయా రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశ పెట్టడానికి ఆలస్యమవుతుంది కేంద్రం భావించి తేదిని మార్చింది.

కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన మొదటి మూడు నెలల ఖర్చులకు ప్రభుత్వం అనుమతి పొందేది. అయితే, మొత్తం సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌కు తర్వాత ఆమోదం లభించేది. 2017 నుంచి నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే సంప్రదాయాన్ని ప్రారంభించారు. (మిగతా 2లో...)



## దొంగ కష్టాలు
# దొంగవే...

- చోరీకి వచ్చి... బొక్కలో ఇరుక్కుపోయి
- గంటల పాటు నరకయాతన..
- సోషల్‌మీడియాలో వీడియో వైరల్

**పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ :** రాజస్థాన్ కోటాలో షాకింగ్ ఘటన జరిగింది. ఓ ఇంట్లో చోరీకి వచ్చి కిచెన్ లోని ఎగ్జాస్ట్ ఫ్యాన్ రంధ్రంలో ఇరుక్కుపోయాడు ఓ దొంగ. ఆ రంధ్రం గుండా ఇంట్లోకి దూరి చోరీ చేయాలని ప్లాన్ వేశాడు. కానీ రంధ్రం చిన్నగా ఉండడంతో అందులోనే ఇరుక్కుపోయాడు. ముందుకూ వెళ్లలేక..వెనక్కూ వెళ్లలేక అతడి శరీరం బొక్కలోనే ఇరుక్కుపోయింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. శుభాష్ కుమార్ రావత్ అనే వ్యాపారి తన కుటుంబంతో కలిసి ఊరెళ్లాడు. అయితే ఇంట్లో ఎవరూ లేరని గ్రహించిన ఓ దొంగ.. ఇంట్లో చోరీ చేయాలని భావించాడు.

ఈ క్రమంలో కిచెన్ లో ఉన్న ఎగ్జాస్ట్ ఫ్యాన్ రంధ్రం గుండా ఇంటి లోపలికి వెళ్లాలని ప్లాన్ వేశాడు. అలా రంధ్రం గుండా వెళ్తూ ఇరుక్కుపోయాడు. ముందుకూ.. వెనక్కూ వెళ్లలేక అక్కడే ఇరుక్కునిపోయాడు. అతడి సగం బాడీ లోపలికి మరో సగం బాడీ బయటకు ఉంది. (మిగతా 2లో...)



# బంపర్ ఆఫర్

(మొదటి పేజీ తరువాయి)

50 శాతం వరకు ఈవీ వాహనాలనే వినియోగించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. ఇదే నిబంధనను ఎంఎన్?సీ కంపెనీలు, ప్రైవేటు పాఠశాలలకు కూడా వర్తింపజేసేలా ః నిర్బంధ విధానంః తీసుకువచ్చే యోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు.

ప్రజా రవాణాలో కాలుష్యాన్ని తగ్గించేందుకు ః పీఎం ఈ-డ్రైవ్ః పథకం కింద ప్రస్తుతం 575 ఆర్టీసీ బస్సులు నడుస్తుండగా.. త్వరలోనే కొత్తగా 2,800 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. వీటితో పాటు వరంగల్ మున్సిపాలిటీకి 100, నిజామాబాద్‌కు 50 బస్సులు కేంద్ర పథకం ద్వారా రానున్నాయన్నారు. రాష్ట్రంలో కొత్త ఈవీ పాలసీ అమలులోకి వచ్చిన ఏడాది కాలంలోనే దాదాపు లక్ష వాహనాలు అమ్ముడుపోవడం విశేషమని తెలిపారు. వాహనదారుల సౌకర్యార్థం ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్యను భారీగా పెంచుతున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గేటెడ్ కమ్యూనిటీలలో చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బ్యాటరీ సామర్థ్యాన్ని పెంచేలా కంపెనీలతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించారు. ఈవీ వాహనాలపై ఇస్తున్న రాయితీల వల్ల ప్రభుత్వానికి సుమారు రూ. 900 కోట్ల పన్ను ఆదాయం తగ్గినప్పటికీ.. భవిష్యత్తు తరాల కోసం ఈ పాలసీని పకడ్బందీగా అమలు చేస్తున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ప్రభుత్వ ఉద్యోగులందరికీ
# రూ. కోటి వరకు బీమా

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేస్తున్నట్లు తెలిపారు. అయితే.. దీనిని కేవలం రెండు శాఖలకే పరిమితం చేయకుండా.. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు కూడా భవిష్యత్తులో వర్తింపజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన ప్రకటించారు. బ్యాంకుల ద్వారానే ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం వల్ల ప్రభుత్వం లేదా ఆయా సంస్థలపై అదనపు ఆర్థిక భారం పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు.

కేవలం బీమా మాత్రమే కాకుండా.. కార్మికుల ఆరోగ్య సంరక్షణపై కూడా ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. సింగరేణి ఏరియా ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సింగ్, ఇతర సిబ్బంది పోస్టులను రాబోయే మార్చి నెల నాటికి పూర్తిగా భర్తీ చేస్తామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. అంతేకాకుండా.. సింగరేణి కార్మికుల కోసం గోదావరిఖనిలో అత్యంత ఆధునికమైన ః క్యాత్ ల్యాబ్ః ను మరో 75 రోజుల్లోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇది గుండె సంబంధిత సమస్యలతో బాధపడే కార్మికులకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు.

ఏళ్ల తరబడి సింగరేణి కోసం శ్రమించిన విశ్రాంత ఉద్యోగుల సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం విస్మరించలేదని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇళ్ల నిర్మాణం కోసం స్థలాల కేటాయింపు, గృహ వసతి కల్పన వంటి అంశాలపై సింగరేణి బోర్డుతో చర్చించి త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే.. 2047 నాటికి తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టే లక్ష్యంతో రూపొందించిన ః తెలంగాణ రైజింగ్-2047ః విజన్ డాక్యుమెంట్‌ను ఆయన సభలో ప్రవేశపెట్టారు.

## జిల్లాల పునర్వ్యవస్థీకరణ
# చేపడతాం

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల నుంచి నివేదికలు తెప్పించి.. శాసనసభలో చర్చించిన తర్వాతే అందరి ఆమోదంతో శాస్త్రీయంగా కొత్త జిల్లాల మార్పులు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**అశాస్త్రీయ విభజనపై అసెంబ్లీలో చర్చ..**

శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, వీరేశం, హరీష్ తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. గత పాలనలో మండలాల ఏర్పాటు నుంచి జిల్లాల పునర్వ్యవస్థీకరణ వరకు ప్రజల విజ్ఞప్తులను, భౌగోళిక పరిస్థితులను పట్టించుకోకుండా నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు. దీనివల్ల ఒకే నియోజకవర్గంలోని మండలాలు వేర్వేరు జిల్లాల పరిధిలోకి వెళ్లాయని.. ఫలితంగా ప్రజలు ప్రభుత్వ పనుల కోసం వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అంతే కాదు.. జిల్లాల విభజనలో శాస్త్రీయత కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చారని మంత్రి ఆరోపించారు. కేవలం అదృష్ట సంఖ్యల ఆధారంగా.. తమను ప్రసన్నం చేసుకున్న వారికి అనుకూలంగా విభజన ప్రక్రియ సాగిందని పేర్కొన్నారు. ప్రజల సౌలభ్యం కంటే పాలకుల వ్యక్తిగత ఇష్టాలే ప్రామాణికంగా మారడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ డివిజన్లు, మండలాల మధ్య సమన్వయం లోపించిందని వివరించారు. ఈ లోపాలను సరిదిద్దాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.

# కిక్కే కాదు...
## కష్టంలోనూ కాపలాఉంటా..



**యూరియా కోసం క్యూలో మందు బాటిల్.. వైరల్**

పీపుల్స్‌డైరీ-నల్లబెల్లి : తెలంగాణలో యూరియా కొరత ఏర్పడడంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. అవసరమైన యూరియా లభించక రైతులు అవస్థలు పడుతున్నారు. అయితే ప్రభుత్వం యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని చెబుతోంది. ప్రస్తుతం యూరియా కొరత ఉన్న విషయం వాస్తవమే అని.. త్వరలో అవసరమైన యూరియా వస్తుందని అంటుంది. కానీ కొన్ని కొన్ని గ్రామాలకు యూరియా వస్తుండడంతో రైతులు ఎగబడుతున్నారు. తాజాగా నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం గ్రామపంచాయతీ పరిధిలో యూరియా వస్తుందని తెలియడంతో రైతులు సోమవారం రాత్రి నుంచే తమ పాసుబుక్కులను లైన్ లో ఉంచారు. అయితే ఒకరు మాత్రం ఏకంగా ఓ వస్తువులు ఉంచారు. ఆ వస్తువు ఇప్పుడు వైరల్ అవుతుంది. ఇంతకీ ఆ వస్తువు ఏంటో తెలుసుకోవాలని ఉందా? పంటలను కాపాడుకునేందుకు యూరియా చల్లాల్సిన అవసరం ఉంటుంది. అయితే కొందరికి యూరియా అందినా.. మరికొందరికి దొరకకపోవడంతో తమకు దక్కుతుందో లేదో నన్ను ఆందోళన చెందుతున్నారు. దీంతో రాత్రి, పగలు అనే తేడా లేకుండా యూరియా కోసం క్యూలో ఉంటున్నారు. క్యూలో ఉన్న సమయంలో రైతులు తమ పాసుబుక్కులను ఉంచుతారు. అయితే ఒక వ్యక్తి మాత్రం తన వద్ద పాస్బుక్ లేదని అనుకుంటా. దీంతో క్యూలో మద్యం బాటిల్ ను ఉంచాడు. తనకు యూరియా దొరకదనే ఆందోళనతో ముందు జాగ్రత్తగా ఇలా తన వద్ద ఉన్న మద్యం సీసాను లైన్ లో పెట్టాడు. యూరియా కోసం రైతులు లైన్లో ఎక్కువసేపు నిల్చడానికి ఇబ్బంది పడి చెప్పులను వరుస క్రమంలో పెట్టుకున్నారు. ఓ రైతు మద్యం బాటిల్ కూడా లైన్ లో పెట్టడం అక్కడున్న ఇతర రైతులని ఆశ్చర్యానికి గురిచేసింది.

# పిల్లలతో ఐఎస్ఐ గూఢచర్యం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల్లోని ఇతర మైనర్లతో పాటు ఈ బాలుడు కూడా ఐఎస్ఐతో సంబంధంలో ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ విషయం తీవ్రత దృష్ట్యా, పోలీసులు పంజాబ్‌లో వివిధ పోలీస్ స్టేషన్‌లను అప్రమత్తం చేశారు. తదుపరి దర్యాప్తు జరుగుతోంది.

జమ్మూలోని సాంబా జిల్లాకు చెందిన ఆ బాలుడు గత ఏడాది కాలంగా పాకిస్తాన్‌లో ఉన్న ఐఎస్ఐ నిర్వాహకులకు భారతదేశానికి సంబంధించిన కీలకమైన సమాచారాన్ని పంపుతున్నాడని అధికారులు మంగళవారం తెలిపారు. సున్నితమైన సైనిక ప్రదేశాల ఫోటోలు, సమాచారాన్ని పంచుకున్నాడని, అతని మొబైల్ నుండి చాట్‌లు, కాల్ రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. విచారణ సమయంలో, పంజాబ్‌లోని అనేక ఇతర జిల్లాల్లోని చిన్న పిల్లలు ఐఎస్ఐతో సంబంధాలు కలిగి ఉన్నాయన్న విషయం వెల్లడైంది. పట్టుబడిన బాలుడి వయస్సు కేవలం 15 సంవత్సరాలు మాత్రమేనని, పాకిస్తాన్‌లోని ఐఎస్ఐతో అతను సంబంధాలు కలిగి ఉన్నాడని పఠాన్‌కోట్ ఎస్ఎస్పి తెలిపారు.

విచారణలో, ఆ బాలుడు ఒంటరిగా పనిచేయడం లేదని పోలీసులు గుర్తించారు. ఇంకా చాలా మంది పిల్లలు ISI కార్యకర్తలతో సంబంధాలు కలిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. దీని కారణంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేశారు. వివిధ ప్రాంతాల్లోని ఇతర పిల్లలను గుర్తించడానికి హెచ్చరికలు జారీ చేశారు

# వృద్ధురాలికి స్వెట్టర్ అందజేత



**పీపుల్స్‌డైరీ-వరంగల్ :** వరంగల్ రామన్నపేటలోని డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్‌కు చెందిన బీద వృద్ధురాలైన పుల్లూరు కీర్తిమాలకు మా ట్రస్ట్ చే చలి నుంచి రక్షంచాలని సదుద్దేశంతో మా వంతుగా స్వెట్టర్ అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు కూడా దీన్ని అనుసరిస్తానని అభిప్రాయపడ్డారు. మనం సంపాదించే దాంట్లో కొద్దిగా నైనా బీదవారికి, వృద్ధులకు, అనాధలకు, అభాగ్యులకు, వికలాంగులకు, ఏ విధమైన ఆసరా లేని వృద్ధులకు సహాయం చేస్తే ఆ సంతృప్తి వర్ణించరానిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌తో పాటు హుస్సేన్, మహేందర్, రమేష్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఒక్క క్షణం నిర్లక్ష్యం
# నిండు ప్రాణాన్ని తీస్తుంది

- ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు
- రహదారి నియమాలు అందరం పాటిద్దాం...
- కుటుంబాలను రోడ్డున పడేయకండి..
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ
- వరంగల్‌లో రోడ్డు భద్రత సదస్సు, ర్యాలీ



పీపుల్స్‌డైరీ-వరంగల్ : రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ పోలీసు అధికారుల సమన్వయంతో పోచంమైదాన్ కూడలిలో రోడ్డు భద్రత అవగాహన సదస్సుతోపాటు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్, సెంట్రల్ జోన్ డిసిపి.ధార కవిత, ఏఎస్పి శుభం, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, వరంగల్ భారత్ అసియేషన్ ప్రెసిడెంట్ వలస.సుధీర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత, మట్వాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టీ.జయపాల్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఈ అవగాహన సదస్సులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ మాట్లాడుతూ రోడ్డు భద్రత పై అవగాహన అత్యంత ముఖ్యమైన అంశం అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను నాశనం చేస్తున్న విషాద కథలుగా మారుతున్నాయని తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం ఇవన్నీ ట్రాఫిక్ ఉల్లంఘనలుగా తెలిపారు. ఒక్క క్షణపు నిర్లక్ష్యం ఒక ప్రాణాన్ని తీస్తుంది కావున వాహనదారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు నియమాలు మీ ప్రాణాలను, మీ కుటుంబాల భవిష్యత్తును కాపాడేందుకు రూపొందించబడ్డాయి. ట్రాఫిక్ నియమాలు పాటించడం మనందరి బాధ్యత గా తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మనందరి సామూహిక బాధ్యతగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిపి ధార.కవిత మాట్లాడుతూ అతివేగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం చిన్న తప్పులు కావు, ప్రాణాంతక తప్పులుగా సూచించారు. రోడ్డు నియమాలు తప్పకుండా పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్గి ఉండాలని సూచించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారు ప్రచురించిన ట్రాఫిక్ నియమాల పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం సుమారు 200 మంది విద్యార్థులచే ప్లకార్డులతో, నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, వాహనదారులతో ట్రాఫిక్ నియమాలు పాటించేలా ప్రతిజ్ఞ చేపించారు. కూడలి వద్ద న్యాయమూర్తులు, పోలీసు అధికారులు హెల్మెట్ ధరించిన వాహనదారులకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.



# ఆ పథకాల
# సబ్సిడీ రావడం లేదా..?

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో ప్రభుత్వం దాదాపు 1.25 కోట్లకు పైగా దరఖాస్తులను స్వీకరించింది. ఇందులో గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం సుమారు 90 లక్షల మంది, మహాలక్ష్మి పథకం కింద రూ. 500 కే గ్యాస్ సిలిండర్ కోసం దాదాపు 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే.. ఆధార్ కార్డు అనుసంధానం కాకపోవడం, చిరునామా తప్పుగా ఉండటం లేదా రేషన్ కార్డు వివరాలు సరిపోలకపోవడం వంటి కారణాల వల్ల కొంతమందికి ఇంకా ఈ పథకాలు అందడం లేదు.

**కొత్త దరఖాస్తులకు అవకాశం..**

అర్హులైన ఎవరూ నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీఓ ఆఫీసు, మున్సిపల్ వార్డుల్లో ప్రజా పాలన అధికారులను నియమించింది. మీరు నివాసం మారినా లేదా విద్యుత్ మీటర్ నంబర్ తప్పుగా నమోదైనా.. ఇప్పుడు ఆ వివరాలను సంబంధిత కార్యాలయాల్లో అప్‌డేట్ చేసుకోవచ్చు.

# ఫిబ్రవరి 1 ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్!

(మొదటి పేజీ తరువాయి)

దీంతో మార్చి చివరి నాటికి బడ్జెట్‌కు పార్లమెంట్ ఆమోదం పొందేది.

**ఎలాంటి మార్పు లేదు..**

ఈ సారి కూడా పార్లమెంట్ లో బడ్జెట్ ఫిబ్రవరి 1నే ఉభయ సభల ముందుకు రానుంది. బడ్జెట్ సమావేశాలకు సంబంధించి అధికారిక షెడ్యూల్ విడుదలైంది. పార్లమెంటరీ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (జజ్బూూ) సమావేశమై దీనిపై తుది నిర్ణయం తీసుకుంది. జనవరి 31న బడ్జెట్ సమావేశాలు ప్రారంభ కాబోతున్నాయి. అదే రోజు రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. అనంతరం ఫిబ్రవరి 1న లోక్ సభ, రాజ్యసభల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2026-27 సంవత్సరానికి సంబంధించి వార్షిక పద్దును ప్రవేశపెడతారు.

**దేశ చరిత్రలో తొలిసారి ఆదివారం..**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఈ సారి తన తొమ్మిదో బడ్జెట్‌ను సమర్పించబోతున్నారు. ఇది దేశ చరిత్రలో ఓ కీలక మైలురాయి. అయితే ఆదివారం సెలవు దినం కావడంతో పాటు ఆ రోజున గురు రవిదాస్ జయంతి కూడా ఉండటంతో తేదీ మార్పుపై ఊహాగానాలు నెలకొన్నాయి. వాటిని ఖండిస్తూ.. అధికారిక ప్రకటన విడుదలైంది. భారత పార్లమెంటరీ చరిత్రలో బడ్జెట్‌ను గతంలో శనివారాల్లో ప్రవేశపెట్టిన సందర్భాలు ఉన్నాయి 2020లో, 2025లో శనివారం పద్దును ప్రవేశపెట్టారు. కానీ ఆదివారం నాడు బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇప్పటి వరకు జరగలేదు. కాగా దేశ చరిత్రలో తొలిసారి ఆదివారం బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు నిర్మలమ్మ.

# కేంద్ర మాజీ మంత్రి సురేష్ కల్మాడీ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

నడిపించడంలో ఆయన చేసిన కృషి వెలకట్టలేనిది కాగా.. దేశ ప్రజలంతా ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

మహారాష్ట్రలోని పుణేను తన రాజకీయ కేంద్రంగా చేసుకున్న సురేష్ కల్మాడీ.. ఆ నగరాన్ని ఆధునిక అభివృద్ధి పథంలో నడిపించడంలో కీలక పాత్ర పోషించారు. 1977లో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన.. పుణే లోక్‌సభ నియోజక వర్గం నుంచి పలుమార్లు ఎంపీగా ఎన్నిక అయ్యారు. మాజీ ప్రధాని పి.వి. నరసింహా రావు హయాంలో (1995-96) కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రిగా పని చేశారు. ముంబైలోని ఐకానిక్ విక్టోరియా టెర్మినస్‌ను ఛత్రపతి శివాజీ టెర్మినస్‌గా మార్చడంలో ఆయన చూపించిన చొరవను స్థానిక ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటారు. అలాగే రాజ్యసభ సభ్యుడిగా కూడా ఆయన సుదీర్ఘ కాలం సేవలు అందించారు.

**క్రీడా రంగంలో రారాజుగా..**

రాజకీయాల కంటే క్రీడా నిర్వాహకుడిగానే కల్మాడీ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 1996 నుంచి 2011 వరకు సుదీర్ఘ కాలం పని చేశారు. ఆసియా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా అంతర్జాతీయ స్థాయిలో సేవలు అందించారు. అయితే 2010లో ఢిల్లీ వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్ (జఔ+) నిర్వహణలో తలెత్తిన అవినీతి ఆరోపణలు ఆయన ౖరీర్‌ను ఊహించని మలుపు తిప్పాయి. ఈ కేసులో ఆయన తీహార్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. కానీ ఇటీవలే (ఏప్రిల్ 2025) ఢిల్లీ కోర్టు మనీ లాండరింగ్ కేసులో ఆయనకు క్లీన్ చిట్ ఇస్తూ కేసును క్లోజ్ చేసింది.



# పెరిక కులసంఘాన్ని
# ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదాం



పీపుల్స్‌డైరీ-వరంగల్ : తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘాన్ని (766/2014) గ్రామ గ్రామాన బలోపేతం చేసి, ఇతర కులాలకు ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని పెరిక కుల సంఘం వరంగల్ జిల్లా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర లీగల్ అడ్వైజర్ అల్లం నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కొమురవెల్లి మల్లన్న, రేణుకా ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో పెరిక కుల నాయకులు పాల్గొన్నారు.

అనంతరం పెరిక కుల వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడిగా అల్లం రాజేశ్ వర్మ ప్రమాణస్వీకారం చేసి నెల రోజులు పూర్తయిన నేపథ్యంలో మంగళవారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కమిటీ నేతలు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పెరిక కులాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను గ్రామగ్రామానికి తీసుళ్లేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం (766/2014) రాష్ట్ర, జిల్లా కమిటీపై ఎవరైనా అసంబద్ధమైన ఆరోపణలు చేస్తే వారిని ఉపేక్షంచేది లేదని, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలోనే వరంగల్ జిల్లా, మండల కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘం వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు అల్లం రాజేశ్ వర్మ, ముఖ్య కార్యనిర్వహణ కార్యదర్శి బెడద వీరన్న, ప్రధాన కార్యదర్శి ఎంబాడి అమరేందర్, కోశాధికారి వనపర్తి ధర్మరాజు, పెరిక కుల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, పెరిక ధాత్రి బరుపటి సంపత్, పెరిక కుల యువజన విభాగం నేత బిల్ల పవన్, నాయకులు రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ పత్తిపాక సత్యనారాయణ,సంగని జగదీశ్, సుంచు వీరన్న, బిల్ల రాంబాబు, నలివెల అయిలయ్య, ఏసిరెడ్డి ప్రభాకర్, నలివెల దేవేందర్, కందిమల్ల భూషణ్ పాల్గొన్నారు.

# సోనియా గాంధీకి అనారోగ్యం..

(మొదటి పేజీ తరువాయి)



పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు స్పష్టం చేశారు.

**కాలుష్య ప్రభావం.. దీర్ఘకాలిక దగ్గు**

ఢిల్లీలో ప్రస్తుతం నెలకొన్న వాయు కాలుష్యం.. వృద్ధులు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. సోనియా గాంధీ గత కొంతకాలంగా దీర్ఘకాలిక దగ్గు సమస్యతో బాధ పడుతున్నారని.. దీనికి తోడు నగరంలోని కాలుష్యం కారణంగా ఆమె ఇబ్బంది పడుతున్నారని సమాచారం. ఈ క్రమంలోనే సాధారణ వైద్య పరీక్షల కోసం ఆమెను ఆస్పత్రిలో చేర్చారు. అయితే ప్రముఖ చెస్ట్ ఫిజీషియన్ ఆధ్వర్యంలో ఆమెకు చికిత్స అందుతోంది. ప్రస్తుతం ఆమెను వైద్యులు అబ్జర్వేషన్‌లో ఉంచారు.

సోనియా గాంధీ ఆస్పత్రిలో చేరారనే వార్త తెలియగానే కాంగ్రెస్ శ్రేణుల్లో ఒక్కసారిగా ఆందోళన మొదలైంది. అయితే ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం.. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. ౖఇది ఒక సాధారణ అడ్మిషన్ మాత్రమే. ఆమె క్రమం తప్పకుండా చెకప్స్ కోసం వస్తుంటారు. వాతావరణ మార్పులు, కాలుష్యం కారణంగా దగ్గు సమస్య పెరగడంతో ముందు జాగ్రత్తగా ఆమెను ఆస్పత్రిలో చేర్చుకున్నాముౖ అని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఆమె త్వరలోనే డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# దొంగ కష్టాలు దొంగవే...

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో శుభాష్ కుమార్ రావత్ భార్య ఇంట్లోకి వచ్చింది. ఏదో అలికిడి శబ్దం కిచెన్ నుంచి వినిపించింది. కిచెన్ లోకి వెళ్లి చూడగా ఓ వ్యక్తి కిచెన్ రంధ్రంలో ఇరుక్కుని కనిపించాడు. దీంతో భయంతో ఆమె స్థానికులకు సమాచారం ఇచ్చింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. రంధ్రంలో ఇరుక్కున్న దొంగను గంటపాటు శ్రమించి బయటకు తీశారు. వెంటనే అతడ్ని కస్టడీలోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. నెటిజన్లు పలు విధాలుగా రియాక్ట్ అవుతున్నారు.

# పండగకు ఊరెళ్తున్నారా.. జరభద్రం..?

- సంక్రాంతి పండగ సందర్భంగా ఊర్లకు వెళ్ళేవారు లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వండి
- రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ.., పరిమిత వేగంలో ప్రయాణించి, సురక్షత ప్రయాణం చేయండి
- పండగ సమయంలో దొంగతనాలు, ఆస్తి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండిలి
- జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్

**సంగారెడ్డి జనవరి 06 పీపుల్స్ డైరీ :** సంక్రాంతి పండగ సెలవుల దృష్ట్యా స్కూల్స్, కళాశాలలకు సెలవులు వస్తుండటంతో చాలా వరకు సొంత గ్రామాలకు కానీ, ఇతరప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదునుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారాని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండి, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రయాణాలలో హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి, పరిమిత వేగంలో ప్రయాణం చేయాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, జాగ్రతగా వాహనాలను నడుపుతూ క్షమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. సూచించారు.

### జిల్లా ప్రజలకు పోలీసు వారి సూచనలు

ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షమం. ఊర్లకు వెళుతున్నప్పుడు పక్కింటి వారిని ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి. ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది. సిసి కెమెరాలను ఇంటర్నెట్ కు అనుసంధానం చేస్తే మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుంది. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్



అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలి. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ కు గాని సంబందిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి. సుదూర ప్రాంతాల ప్రయాణాలకు వెళుతున్నట్లైతే, సమీప పోలీసు స్టేషన్ లలో మీ ఫోన్ నంబర్స్ ఇచ్చి వెళ్లాలని, తద్వారా ఎలాంటి విపత్కర పరిస్థితులలో నైనా గుర్తించడానికి వీలుగా ఉంటుంది.

# సింగూర్ ప్రాజెక్టు లోకి 20 లక్షల చేపపిల్లలు

- పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి

**సంగారెడ్డి జనవరి 06 పీపుల్స్ డైరీ:-** మ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూర్ ప్రాజెక్ట్ లో చేప పిల్లలను వదిలిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లన్న గారి దుర్గారెడ్డి ముందుగా ప్రాజెక్టు సమీపంలో గంగమ్మ తల్లికి కొబ్బరికాయ కొట్టి చేప పిల్లల కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అనంతరం పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లన్న గారి దుర్గారెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులు చేప లను పట్టుకొని జీవన ఉపాధి కోసం ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం సింగూర్ ప్రాజెక్టు సమీపంలోని ఉన్న మత్స్యకారుల ఆదాయాన్ని పెంచ డానికి, ఉపాధి కల్పించడానికి ఉచితంగా 20 లక్షల చేప పిల్లలను సింగూర్ ప్రాజెక్టులో పంపిణీ కార్యక్రమం, మొదలుపెట్టిందన్నారు. దీనివల్ల చేపల ఉత్పత్తి పెరిగి మత్స్యకారులు ఆర్థికంగా బలపడతారు. అనంతరం సింగూర్ గ్రామ సర్పంచ్ నందికంటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి మరియు జీవనోపాధి మెరుగుపరచడం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులలో ప్రాజెక్టులలో చేపల ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం వలన మత్స్యకార సంఘములో సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రభుత్వం ఈ కార్యక్రమం మొదలుపెట్టారు అని అన్నారు. ప్రభుత్వ చెరువులలో ఉచితంగా బొత్స రౌటలు. మిర్గాలు చేప పిల్లలను (100% సబ్సిడీ) ప్రతి ఆర్థిక సంవత్సరంలో చేప పిల్లల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది అని అన్నారు. ఈ కార్యక్రమం పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లన్న గారి దుర్గారెడ్డి ఉపాధ్యక్షులు తలారి అంజయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిసిసిబి మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, లక్ష్మరెడ్డి, గోవర్ధన్, కమల్ రెడ్డి,



బోయిని శ్రీనివాస్, ఇమ్రాన్, ఉదయ్ కుమార్, సింగూర్ గ్రామ సర్పంచ్ నందికంటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎర్ర శేఖర్, మన్నే మధుసూదన్, పడమటి యాదగిరి, ఇటిక్యాల సురేందర్ గౌడ్, ప్రభుత్వ అధికారులు మండల ఎం పి ఓ వెంకటరెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ బిక్షపతి, మత్స్యశాఖ సంఘం జిల్లా చైర్మన్ గున్నా నర్సింలు. ఏటీఎం జిల్లా మత్స్యశాఖ ఆరే మధుసూదన్ మరియు ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ నాయకులు మత్స్యశాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని కుట్ర

- ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా పని హక్కును న్యాయబద్ధంగా కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- కోట్ల మంది కూలీల ఆకలి తీర్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం రద్దు చేయడం అన్యాయం...

**ఏటూరు నాగారం జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** కేంద్ర ప్రభుత్వం కుట్రలు మానుకొని ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని మండల కాంగ్రెస్ నాయకుడు చిటమట రఘు డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరుల సమావేశంలో రఘు మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్త పథకం తెచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ (వీబీ జీరామ్ జీ) 2026 ఏప్రిల్ అమలు చేయాలని కుట్ర పన్నుతుందని, దీనివల్ల దినసరి కూలీలకు అన్యాయం చేయాలనీ చూస్తే దేశావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతుందనీ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పార్లమెంటులో ఆమోదం పొందిన ఈ చట్టంలో రాష్ట్రాలు ఆరు నెలల్లోపు దీని అమలుకు అనుగుణంగా విధివిధానాలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ కొత్త చట్టం రాష్ట్రాలకు తలనొప్పిగా మారింది. ఎంజిఎన్ఆర్ఇజి ఎస్ రాష్ట్రాల వాటా 10% అయితే అప్పుడు కేంద్ర ప్రభుత్వం 90% కలిపి ఉపాధి



కూలోళ్లకు 266 పనులకు పేమెంటు చెల్లించేది. ఎంజీఎంఆర్ఈజీఎస్ పథకం కింద 266 పనులు చేపట్టేది. ప్రస్తుతం అమల్లో ఉన్న మహాత్మా గాంధీ జాతీయా ఉపాధి హామీ పథకంతో పనులు ఉప్పెనల సాగాయి కష్టమైనా పరిమితి ఏమీ లేకుండా అవసరమైనా వారందరికీ పని కల్పించవలసి రావడం వారికి ఇచ్చే వేతనాల్లో 90% కేంద్రమే భరించడంతో రాష్ట్రాలు ఈ పథకం అమల్లో పోటీపడ్డాయి ఈ చట్టం కింద తొలుత అనుమతించిన పనులే కాకుండా పనికి అనుసంధానంగా ఉండేలా పనులు కొత్త పథకాలు పనులను రూపొందించుకున్నాయి ఉదాహరణకు ఉపాధి హామీ పథకం ప్రారంభంలో నీటి నిర్వహణ పనులు, ప్రభుత్వ అటవీ సామాజిక భూములకే పరిమితం అయింది తర్వాత క్రమంగా చిన్న సన్న కారు రైతుల భూముల్లో ఫారం ఫండ్ల నిర్మాణం భూమి చదును కార్యక్రమం గట్ల నిర్మాణం వంటి పనులను చేర్చారు ఉపాధి హామీతో అనుసంధానం తీసుకొని రైతుల భూముల్లో పండ్లతోటలు పెంపకానికి ఉద్యానవన శాఖ పథకం ప్రారంభించింది ఇక తొలుత గ్రామీణ లింకు రోడ్లకు మాత్రమే ఉపాధి హామీ అనుమతి ఉంటే క్రమంగా సిసి రోడ్లకు అనుమతి వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వాలు అనుసంధానం చేసింది. గ్రామపంచాయతీలు అంగన్వాడి భవనాలు మహిళా సమైక్య భవనాలు నిర్మించేలా చేసింది ఇలా రాష్ట్రంలో సుమారు 266 రకాల పనులు ఉపాధి హామీ అనుసంధానమై ఉన్నాయి. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్ గ్రామీణ్ (వీబీ జీ రామ్ జీ) చట్టంలో కేంద్ర ప్రభుత్వం వాటా 60% అయితే రాష్ట్ర ప్రభుత్వాలు 40% ఇచ్చి ఈ పథకాన్ని నడిపించవలసిందిగా కేంద్ర ప్రభుత్వము చూస్తున్నది కనుక రాష్ట్రాలపై ఆర్థికంగా చాలా భారము పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఎక్కువగా పనులకు పోయేది గ్రామీణ ప్రాంతం నిరుపేద వారే ఉపాధి హామీ పథకం నిధుల్లో అత్యధికంగా చెల్లించేది రోజువారి కూలి వేతనాల కిందే ఆ మొత్తం వెళ్ళేది గ్రామీణ రోజువారి కూలీల ప్రజలకే అట్టి డబ్బులను వాళ్లు ఇండ్లలో దాచి పెట్టుకోరు 90% సొమ్మును బియ్యం కూరగాయలు ఇతర నిత్యవసర వస్తువులను కొనుగోలు చేస్తారు అంటే ఆ 90% సొమ్ము తిరిగి ఆర్థిక వ్యవస్థలోకి వచ్చేస్తుంది పారిశ్రామిక రంగం సేవల రంగం పనిచేయడానికి మొత్తం ఆర్థిక రంగం మందగమనం లోకి వెళ్లకుండా ఇది ఉపకరిస్తుంది మేధావులు అంటున్నారనీ అన్నారు కనుక పేర్లు మార్చే ప్రయత్నం ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని అన్నారు.

# జాతీయ స్థాయి కరాటే స్కూల్ గేమ్స్‌కు ఎంపికైన విద్యార్థిని సన్మానించిన జిల్లా విద్యాధికారి



**ఏటూరు నాగారం జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి మండల కేంద్రశీ యాదవ నగర్ కు చెందిన వసంత విశాల్ సాయి యాదవ్ ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే స్కూల్ గేమ్స్ పోటీలలో స్వర్ణ పతకం సాధించి, జాతీయ స్థాయి కరాటే స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సిద్ధార్థ్ రెడ్డి విశాల్ సాయిని శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షంచారు. అలాగే మండల విద్యాశాఖాధికారి కొయ్యడ మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, కరాటే కోచ్ ఎం.డి. హుస్సేన్, మరియు ములుగు జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎండి. అబ్బు ఈ కార్యక్రమంలో పాల్గొని విశాల్ సాయిని అభినందించారు.

పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎబివిపి స్టేట్ యూనివర్సిటీస్ స్టేట్ ప్రాముఖ్ గా కేయూ పరిశోధక విద్యార్థి అంబాల కిరణ్



**పీపుల్స్ డైరీ-హనుమకొండ :** ఈ నెల 3-5 తేదీలలో శంషాబాద్ పట్టణంలో జరిగిన ఏబీబీపీ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలోకి కేయూ గణిత శాస్త్ర పరిశోధక విద్యార్థి అంబాల కిరణ్ గారిని తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ప్రాంత ప్రాముఖ్ గా రాష్ట్ర అధ్యక్షులు డా రావుల కృష్ణ ఎన్నుకున్నారు. గతంలో అంబాల కిరణ్ ఏబీబీపీ ఎబివిపి వరంగల్ మహా నగర కార్యదర్శిగా, వరంగల్ జిల్లా కన్వీనర్ గా, రాష్ట్ర కార్యదర్శి గా, జాతీయ కౌన్సిల్ మెంబర్ గా పనిచేశారు. ప్రస్తుతం అంబాల కిరణ్ని తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ప్రాంత ప్రాముఖ్ గా నియమం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు తెలియజేశారు. ఈ సందర్భంగా అంబాల కిరణ్ గారు మాట్లాడుతూ యూనివర్సిటీల బలోపేతానికి ఎబివిపి అధ్వర్యంలో టీచింగ్, నాన్-టిచింగ్ ఉద్యోగాల భర్తీ కోసం ఉద్యమాలు చేస్తామని అన్నారు. అలాగే పరిశోధక విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న స్టేట్ ఫెలోషిప్ కోసం , మౌలిక వసతులు కల్పన కోసం ప్రతి యూనివర్సిటీకి 100 కోట్లు కేటాయించాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించే కోర్సులను ప్రవేశ పెట్టడం కోసం, యూనివర్సిటీల భూముల రక్షణ కోసం కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

# స్టేట్ టీచర్స్ యూనియన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన డి ఈ ఓ




**ఎటూరు నాగారం జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో స్టేట్ టీచర్స్ యూనియన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. సిద్ధార్థ రెడ్డి చేతుల మీదుగా ఎస్ టి యు గోడ క్యాలెండరు, స్టిక్కర్ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, జిల్లా విద్యా ప్రగతి లో ఉపాధ్యాయులు నిబద్ధత తో ఉన్నత ప్రమాణాల తో పనిచేయాలని రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 100% పలితాలు సాధించేలా ప్రణాళిక తో ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏటూరు నాగారం, కన్నాయిగూడెం మండల విద్యాశాఖ అధికారులు కొయ్యడ మల్లయ్య, వాసం సాంబశివరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవి వీరభద్రం, మండల అధ్యక్షడు అడప రాజేందర్, ప్రధాన కార్యదర్శి వంకుడోత్ రాంబాబు ,క్వాలిటీ కోఆర్డినేటర్ శ్యాం సుందర్ రెడ్డి ,సెక్టోరియల్ అధికారులు ఆ రాజు, గుళ్ళపెల్లి సాంబయ్య,జిల్లా అడిషనల్ జనరల్ సెక్రటరీ ఎస్. బి నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు ఉట్నూరీ రాంబాబు, ఫైనాన్స్ కమిటీ మెంబెర్స్ జయ శ్రీ, సులోచన జిల్లా నాయకులు పోతు రాజశేఖర్, మండల ఉపాధ్యక్షులు ఏ.సుమన్, రాకేష్ సురేష్, తదితర ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిజిటిఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఇక్బాల్ ను కలిసిన జూనియర్ అసిస్టెంట్లు



**వరంగల్ జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** మంగళవారం వరంగల్ జిల్లాలోని విఆర్ఏ నుండి జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ పొందిన అభ్యర్థులు టి జి టి ఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఖిల్లా వరంగల్ తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్ ను కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్బంగా జూనియర్ అసిస్టెంట్ ల ప్రోహిబిషన్ ప్రక్రియను రెండు మూడు రోజులలో పూర్తి చేయిస్తామని రెండవ ఇంక్రిమెంట్ కు సైతం ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు ఇక్బాల్ తెలిపారన్నారు ఈ కార్యక్రమం లో టి జి ఆర్ ఎస్ ఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమాండ్ల రాజు, సురేష్, గణేష్, సంజీవ, ప్రవీణ్, శోభ, మాధవి తదితరులు పాల్గొన్నారు

# పీపుల్స్ డైరీ వార్త ఎఫెక్ట్

### కొండముచ్చుతో కోతుల పరార్



**చిట్యాల, జనవరి 6(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో కోతుల బెడద రోజురోజుకు ఎక్కువ అవుతుందని కోతులు ఇండ్లలోకి పదుల సంఖ్యలో చొరబడి ఇండ్లలోని ఆహారపదార్థాలను పట్టుకుపోతున్నాయని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని ఇట్టి కోతుల బెడద నుండి గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం అధికారులు చర్యలు తీసుకోవాలని గత నెల అనగా డిసెంబర్ 26న పీపుల్స్ డైరీ తెలుగు దినపత్రికలో వానర సైన్యంతో ప్రజల బెంబేలు.. అనే శీర్షిక నా వార్తా కథనం రాగా ఇట్టి వార్త కథనంపై చిట్యాల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఇది చర్చనీయంగా మారింది. ఇట్టి వార్త కథనానికి స్పందించి గ్రామంలో కోతులను గ్రామం నుండి అటవీ ప్రాంతానికి తరలించడానికి గ్రామ నూతన పాలకవర్గం గ్రామానికి కొండముచ్చు ( కొండెంగ ) ను తీసుకువచ్చారు. గ్రామపంచాయతీ సిబ్బంది చేత గ్రామంలోని పలు వీధుల్లో కొండముచ్చును తిప్పడం వలన కోతులు పారిపోతున్నాయి. ఇందుకుగాను గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మ ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ మరియు పాలకవర్గ సభ్యులు అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. దమ్మున్న పత్రిక పీపుల్స్ డైరీ ని గ్రామస్తులు అధికారులు గ్రామ పెద్దలు అభినందించారు.

# ఆర్థిక సహాయం

### గూడూరు శ్రీ అంజన్న ఆటో యూనియన్ తోటి మిత్రునికి



**కమలాపూర్ జనవరి 5 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో పారిశుద్ధ కార్మికునిగా పనిచేసిన కుమ్మరి శ్రీకాంత్ ఇటీవల అకాల మరణం చెందడం జరిగింది. తన కుటుంబానికి మనోధైర్యాన్నిస్తూ శ్రీకాంత్ పిల్లల భవిష్యత్తు కోసమని శ్రీ అంజన్న ఆటో యూనియన్ లో ఇంతకుముందు ఆటో డ్రైవర్ గా పనిచేసిన దుర్గను శ్రీకాంత్ కుటుంబానికి ఒక కింట్టాను బియ్యం 15 వేల రూపాయలు నగదు రూపంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ కుటుంబ సభ్యులు శ్రీ అంజన్న ఆటో యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

# నాడు షెడ్డుకే పరిమితం.. నేడు ప్రజా సేవలో పునరంకితం!

**నూతన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత చొరవతో షెడ్డుకే పరిమితమైన ట్రాక్టర్ల మరమ్మత్తు**



**ఏటూరు నాగారం జనవరి 6 (పీపుల్స్ డైరీ)** : ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నికైన కాకులమర్రి శ్రీలత గ్రామ అభివృద్ధి కొరకై ముందడుగు వేస్తుంది. దీనిలో భాగంగా గత రెండేళ్లుగా మూలనపడి, తుప్పు పడుతున్న పంచాయతీ ట్రాక్టర్లకు మోక్షం లభించింది. మన ఏటూరునాగారం గ్రామ సర్పంచ్ లిశ్రీమతి కాకుల మర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయంతో గ్రామ పారిశుధ్య వ్యవస్థలో కొత్త ఊపిరి పోయబడబోతోంది. గత రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో నిధులు లేక రిపేర్ల వల్ల ప్రతి రోజు చెత్తను తరలించే ట్రాక్టర్లు ఆగిపోవడంతో గ్రామంలో చెత్త సేకరణ భారంగా మారింది. దీంతో గ్రామంలో ఎక్కడ చెత్త అక్కడే ఉ ఒడడంతో ప్రజల ఇబ్బందులను గమనించిన సర్పంచ్ , గ్రామ పరిశుభ్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు అని గ్రామ అభివృద్ధికై ట్రాక్టర్లను మరమ్మత్తు చేయించడానికి పూనుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు సర్పంచ్ శ్రీలత అభివృద్ధి పనులను గమనించి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకముందు కూడా అభివృద్ధికి పాటుపడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు

# కందేపికి ఆంధ్ర సారస్వత పురస్కారం



**సిరిసిల్ల, జనవరి 6 (పీపుల్స్ డైరీ)** : మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో సిరిసిల్లకు చెందిన స్థానిక సృజన్ పిల్లల ఆసుపత్రికి భాషా సేవా పురస్కారం లభించింది. త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి గారి చేతుల మీదుగా ఆంధ్ర సారస్వత సేవా పురస్కారాన్ని సృజన్ పిల్లల ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ పిల్లల రచయిత్రి డాక్టర్ కందేపి రాణీప్రసాద్ గుంటూరు జిల్లా అమరావతిలో జరిగిన ప్రపంచ తెలుగు సభల్లో అందుకున్నారు. కర్ణాటక రాష్ట్ర మాజీ స్పీకర్ రమేష్ కుమార్ గారు, మహా సహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ గారు శాలువా, గోల్డ్‌మెడల్ అందించారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన మూడు రోజుల ప్రపంచ తెలుగు మహాసభల సదస్సులో డా. కందేపి రాణిప్రసాద్ ఆంధ్ర సారస్వత పురస్కారాన్ని అందుకోవడం మన జిల్లాకు గర్వకారణమని సిరిసిల్ల జిల్లా రచయితలు పేర్కొన్నారు. గత 25 సంవత్సరాలుగా సృజన్ పిల్లల ఆసుపత్రి ప్రిస్క్రిప్షన్ ప్యాడ్‌పై పిల్లల కోసం తెలుగు పాటను ప్రింటు చేస్తున్నారు. మందులు, ఇంజక్షన్లు ఉండాల్సిన ఆసుపత్రిలో తెలుగుకు చోటు కల్పించడం డా.కందేపి ప్రసాదరావుకు ఉన్న తెలుగు భాషా ప్రేమను తెలియజేస్తున్నది.సృజన్ ఆసుపత్రి గోడల నిండా తెలుగు పొడుపు కథలు అంటించి ఉండడంతో, పూర్వం నుంచి పొడుపు కథల ఆసుపత్రి అనే పేరును పొందింది.ఆసుపత్రిలోని వైద్య పరికరాలకు, మానవ శరీర అవయవాలకు, వైద్యపరీక్షలకు తెలుగులో పాటలు పొడుపుకథలు రచించిన బాలసాహితీ డా.కందేపి రాణీప్రసాద్ ప్రశంసనీయురాలు. ఈ విషయమై డా. రాణీప్రసాద్‌తో మాట్లాడినప్పుడు, తాము గత పాతిక సంవత్సరాలుగా చేస్తున్న తెలుగు భాషా కృషికి ఈనాడు గుర్తింపు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ మహాసభలలో అనేక మంది గవర్నర్లు, మారిషస్ దేశాధినేత, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారు, వేలాది మంది అభిమానులు ఉత్సవ వాతావరణంలో పాల్గొన్నారు.

# అంబాల శ్రీ చైతన్య ఆటోయూనియన్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కమలాపూర్ జనవరి 5 (పీపుల్స్ డైరీ)** :కమలాపూర్ మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో ఇటీవల ఆటో డ్రైవర్ గా పనిచేసి తదనంతరం గూడూరు గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికునిగా పనిచేస్తున్న ఇటీవల కాలంలో అకాల మరణం చెందడం జరిగింది. శ్రీకాంత్ ఆటో డ్రైవర్గా పనిచేసిన శ్రీ చైతన్య ఆటో యూనియన్ సభ్యులు అంతా కలిసి మానవత్వ దృక్పథంతో శ్రీకాంత్ కుటుంబానికి ఆర్థిక భరోసాగా 5000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

# ఉత్సాహంగా మండల కేంద్రంలో ముందస్తు సంక్రాతి ముగ్గుల పోటీలు

**పరిశీలించిన ఏఎంసీ చైర్మన్ దొంత సుధాకర్**



**సైదాపూర్ జనవరి 6 ( పీపుల్స్ డైరీ)** : కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహించిన మండల స్థాయి ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జనవరి మాసం నూతన సంవత్సరం సందర్భంగా మండల సంతోషిమాత మహిళ గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో విజేతలుగా ప్రతిభ కనబరిచిన మొదటి స్థానంలో నిలిచిన బైర రేణ శ్రీ రెండో స్థానంలో నిలిచిన మెడ వేణి పావని తృతీయ స్థానంలో మహిళలను అభినందించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ మండల సమైక్య అధ్యక్షురాలు సంధ్య జరిగింది. తెలిపారు. మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో డిప్యూటీ తాసిల్దార్ నాగార్జున ఎంఈఓ కట్ట రవీంద్ర చారి ఎం పి ఓ మహమ్మద్ బషీరుద్దీన్ ఏవో వైదేవి ఏ పి ఓ రాణి ఏపిఎం తిరుపతి ఉద్యోగస్తులు రెవెన్యూ సిబ్బంది ఐపి సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే విద్యాశాఖ ప్రధాన లక్ష్యం

**డీఈఓ సిద్ధార్థ రెడ్డి**



**ఏటూరు నాగారం జనవరి 6 (పీపుల్స్ డైరీ)** : ఎటురునాగారం మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల రివ్యూ మీటింగ్ మంగళవారం మండలంలోని రామన్నగూడెం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి(ఎఫ్ఎసి) కొయ్యడ మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ రివ్యూ సమావేశానికి జిల్లా విద్యా శాఖ అధికారి (డిఇఓ) ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే విద్యాశాఖ యొక్క ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ప్రతి ప్రధానోపాధ్యాయుడు నాయకత్వ బాధ్యతతో పనిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. సిద్ధార్థ రెడ్డి అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఈరోజు ఆయన ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల రివ్యూ మీటింగ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ, విద్యా సంబంధిత అన్ని కార్యక్రమాల్లో ములుగు జిల్లాను ముందంజలో నిలిపేందుకు పాఠశాల స్థాయిలో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థికి తప్పనిసరిగా స్కాలర్‌షిప్ దరఖాస్తు చేయించి, సంబంధిత ప్రతిపాదనలను ఆలస్యం లేకుండా డీఎస్‌సీడీఓ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు.అదేవిధంగా ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ ఐ పి డేటా ఎంట్రీలను 100 శాతం పూర్తిచేయాలని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల హాజరును ప్రతిరోజూ తప్పనిసరిగా డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. విద్యా పరిపాలనలో నిర్లక్ష్యం ఉండకూడదని, పాఠశాలల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఈ సమావేశంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ ఆర్షం రాజు మాట్లాడుతూ, వివిధ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆధార్ బయోమెట్రిక్ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థుల మాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేషన్ (ఎం బి యు) పూర్తిచేయాలని సూచించారు. బయోమెట్రిక్ అప్‌డేషన్ అనంతరం ప్రతి విద్యార్థికి అపార్ ఐడీని వెంటనే జనరేట్ చేయాలని తెలిపారు. ఇది విద్యార్థుల అకాడమిక్ ట్రాకింగ్‌కు ఎంతో కీలకమని పేర్కొన్నారు.క్వాలిటీ కోఆర్డినేటర్ బి. శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎల్ఐపి డేటా ఎంట్రీలను నిర్దిష్ట కాలపరిమితిలో 100 శాతం పూర్తిచేయాలని సూచిం చారు. అలాగే ఫిజిక్స్‌వాలా వంటి అకాడమిక్ సపోర్ట్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థుల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొం దించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో ఐఈ కోఆర్డినేటర్ జి. సాంబయ్య, ఉ ల్లాస్ కోఆర్డినేటర్ కృష్ణ బాబు, స్థానిక మండల విద్యాధికారి కొయ్యడ మల్లయ్య తమ తమ పరిధిలో అమలవుతున్న కార్యక్రమాలపై ప్రధానోపాధ్యాయులకు మార్గదర్శక సూచనలు అందించారు.కార్యక్రమానికి జెడ్పీహెచ్ఎస్ ఎటురు నాగారం ప్రధానోపాధ్యాయుడు సాంబశివరావు అధ్యక్షత వహించారు. సమావేశం చివరలో పాఠశాలల పనితీరును మెరుగు పరచేందుకు సమిష్టిగా కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యా నాణ్యతను మరింత పెంపొందించాలనే సంకల్పంతో ప్రధానోపాధ్యా యులు ముందుకు సాగాలని పేర్కొన్నారు.

# అమ్మ ఒడి సేవలు అమోఘం -గర్భిణీలకు అండ 102 సర్వీసెస్



**చిట్యాల, జనవరి 6 (పీపుల్స్ డైరీ)** : భూపాలపల్లి జిల్లా :గ్రామీణ ప్రాంతానికి చెందిన గర్భిణులు వైద్య పరీక్షలు ప్రసవాల కోసం గతంలో తీవ్ర ఇబ్బందులు పడేవారు. సరైన రవాణా లేక కాలినడకన ఇతర వాహనాలు సమకూర్చుకోవాల్సిన దుస్థితి ఉండేది. కొన్ని సందర్భాల్లో సమయానికి ఆసుపత్రికి చేరుకోలేక మార్గమధ్యంలోనే ప్రసవం కావడం ఆరోగ్య సమస్యలు తలెత్తి తల్లీబిడ్డల ప్రాణానికే ముప్పు వాటిల్లిన సందర్భాలున్నాయి. ఇలాంటి ఇబ్బందులను అధిగమించేలా ప్రభుత్వం 102 అమ్మఒడి వాహనాలను సమకూర్చి అండగా నిలుస్తోంది. ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటోంది. మారుమూల రవాణా సౌకర్యం సరిగా లేని గ్రామాలకు సైతం అమ్మఒడి వాహనాలు వెళ్తు న్నాయి. ప్రసవానంతరం తల్లీబిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చుతున్నాయి. ఈ సేవలు గర్భిణులు బాలింతలు సద్వినియోగం చేసుకుంటున్నారు. 102 నంబర్ కు ఫోన్ రాగానే ఆశ కార్యకర్తలు స్పందించి వెంటనే వాహనాన్ని ఏర్పాటు చేస్తున్నారు.తొమ్మిది నెలల్లో అందించిన సేవల వివరాలు ఏప్రిల్ 392 833 మే 382 739 జూన్ 387 769 జులై 351 710 ఆగస్టు 334 591సెప్టెంబరు 329 634 అక్టోబర్ 316 625 నవంబర్ 362 771 డిసెంబర్ 341 780 నెలత్రిప్పులు గర్భిణులు బాలింతలకు ప్రణాళిక ప్రకారం సేవలు అందిస్తున్నారు. పీహెచ్సీల ఆధ్వర్యంలో ఆరోగ్య ఉప కేంద్రాలుండగా వాటి పరిధిలో ఉన్న గర్భిణులు బాలింతలను ఆసుపత్రు లకు తీసుళ్లి అవసరమైన పరీక్షలు చేయిస్తున్నారు. వాహనంలో నలుగురు లేదంటే ఆరుగురిని తరలిస్తున్నారు. ముందస్తుగా సంబంధిత పీహెచ్సీ సబ్ సెంటర్ కు సమాచారం అందిస్తున్నారు. అమ్మఒడి వాహనంలో గర్భిణులు బాలింతలతో పాటు సంబంధిత ఆశాకార్యకర్త తప్పనిసరిగా ఉండేలా చూస్తున్నారు. అలాగే వాహనంలో అత్యవసర చికిత్స కోసం వైద్య కిట్లు ప్రసవానికి అవసరమయ్యే పరికరాలను సిద్ధంగా ఉంచు కుంటున్నారు. అలాగే ప్రసవం అనంతరం కూడా కొన్నినెలల వరకు తల్లి బిడ్డకు టీకాలు వేయించడం ఇతర చికిత్సల కోసం ఆసుపత్రికి తీసుళ్లి ఇంటివద్దకు చేర్చుతున్నారు. మొత్తానికి 102 అంబులెన్స్ సేవలు జిల్లాలో సమర్థవంతంగా అందిస్తూ ఇతర జిల్లాలకు ఆదర్శవంతంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా 102 సేవలు ఉంటున్నాయి. ఈ సేవల పట్ల గర్భిణీలు బాలింతలు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**రాజు నాయక్ జిల్లా మేనేజర్**



జిల్లా పరిధిలోనీ మారుమూల అటవీ గ్రామాలు ఎక్కువగా ఉన్న జిల్లా కావడం పక్కనే ఉన్న మహారాష్ట్ర ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల నుంచి కూడా గర్భిణులు బాలింతలు డెలివరీ కోసం జిల్లాకు వస్తున్నారు. వారికి 102 సిబ్బంది నాణ్యమైన సేవలు అందించడంతోపాటు వైద్య సేవలు ఆరోగ్యకరమైన సూచనలు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు.

# కమలాపూర్ సమ్మక్క సారక్క జాతర భూమి స్థలం ఆక్రమణకు గురి



**కమలాపూర్ జనవరి 5 (పీపుల్స్ డైరీ )** : కమలాపూర్ మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించిన భూమి అన్యాక్రాంతం అవుతున్నదని కొందరు కబ్జాదారులు జాతరకు సంబంధించిన భూమిని ఆక్రమించుకొని మామిడి మొక్కలు నాటారని కమలాపూర్ కు సంబంధించిన ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో జాతరకు సంబంధించిన భూమిని పరిశీలన చేసి అంతా కలియతిరిగి పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కమలాపూర్ ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించిన భూమి ప్రభుత్వానిది అని ప్రజలకు సంబంధించిన భూమి అని ఈ భూమిపై ప్రైవేట్ వ్యక్తులు ఎవరికీ కూడా హక్కులు లేవని అక్రమంగా మొక్కలు నాటిన వాళ్ల పై తహసిల్దార్ కు ఫిర్యాదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేస్తామన్నారు. ఇప్పటికైనా కబ్జాదారులు జాతరకు సంబంధించిన కబ్జా చేసిన భూమిని నిరభ్యంతరంగా జాతర కమిటీకి అప్పగించి సహకరించాలని లేనిపక్షంలో కబ్జాదారులంతా చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా కబ్జాదారులను హెచ్చరించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో కమలాపూర్ ప్రజా ప్రతినిధులు, గతంలో ఎన్నికైన జాతర కమిటీకి సంబంధించిన చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

**ఆర్ బి ఎస్ కే జమ్మికుంట వైద్యాధికారుల చేత**



**వీణవంక జనవరి 06( పీపుల్స్ డైరీ)** : మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు వైద్య బృందమైన డాక్టర్ అభిలాష్ రెడ్డి ఫార్మసిస్టు రసమయి ఏ ఎన్ ఎం సరళ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే.రాజిరెడ్డి పాల్గొన్నారు.వైద్య పరీక్షలందు విద్యార్థులకు చర్మ సంబంధమైన దంత సంబంధమైన రక్తహీనత సంబంధించిన పిల్లలను గుర్తించి వారికి తగిన సలహాలు ఇచ్చి మందులు పంపిణీ చేశారు. అంతే కాకుండా బిఎంఐ కొరతను సైతం పరీక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి వైద్య పరీక్షలు నిర్వహించడం వల్ల పిల్లల యొక్క ఆరోగ్య పరమైన లోపాలను గుర్తించడం జరుగుతుందని మానసికంగా ఎదిగే అవకాశం ఉంటుందని పిల్లలు ఆరోగ్యపరమైన లోపాలను గుర్తించినట్లయితే చదువులో మంచిగా రాణిస్తారని దేశ భవిష్యత్తు కూడా ఆరోగ్యపరమైన విద్యార్థుల చేతిలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి గ్రంథలయ చైర్మన్ ఎన్. రామ్ మోహన్,అధ్యాప కులు కత్తెరశాల రవీందర్,సుమలత,శోభన్ బాబు, కరుణ,జైపాల్ రెడ్డి,కల్పన స్వప్నలతో పాటు అధ్యాపకులు సిబ్బంది ఎండీ జమీల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీలకు ఎంపికైన జనని మహిళ గ్రూప్



**ఎల్కతుర్తి జనవరి 6 ( పీపుల్స్ డైరి )** : మండల కేంద్రం లోని చింతలపల్లి గ్రామానికి చెందిన జనని మహిళ సమైక్య గ్రూప్ సభ్యులు నియోజకవర్గస్థాయిలో జరగబోయే ముగ్గుల పోటీలకు ఎంపిక గా నిలిచింది. గత కొన్ని సంవత్సరాలుగా మహిళా సమైక్య కార్యక్రమాల్లో ఈ గ్రూప్ సభ్యులు తమ ప్రతిభను మరోసారి చాటుకునే అవకాశాన్ని దక్కించుకున్నారు.మండలస్థాయిలో వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో జనని మహిళ సమైక్య గ్రూప్ సభ్యులు సంప్రదాయ విలువలు ప్రతిబింబించే ఆకర్షణీయ ముగ్గులు వేసి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా తెలుగు సంస్కృతి వ్యవసాయము మహిళా సాధికారత, గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించే ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి.మహిళల ఐక్యత క్రమశిక్షణ సమన్వయంతో కూడిన పని తీరు ఈ గ్రూప్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది.ఈ గ్రూప్‌ను నియోజకవర్గ స్థాయి పోటీలకు సిఫారసు చేశారు.ఈ సందర్భంగా జనని మహిళ వివో మహమ్మద్ అమీనా మాట్లాడుతూ మకు వచ్చిన ఈ అవకాశం మహిళల ప్రతిభకు గుర్తింపుగా భావిస్తూ నియోజకవర్గ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి గ్రామానికి మంచి పేరు తీసుకువస్తామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకేనే సంతాజీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్, మాజీ అధ్యక్షులు హింగే శ్రీకాంత్, ఇంగే హేమలత, బుసారి లావణ్య,నాంపల్లి శైలజ,రాణి మహిళా సంఘాల ప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘణంగా ఆశా వర్కర్స్ డే నిర్వహణ



**శంకరపట్నం జనవరి:06 పీపుల్స్ డైరీ :** శంకరపట్నం మండలం: కేశవపట్నం గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఘణంగా ఆశా వర్కర్స్ డే కార్యక్రమాన్ని శంకరపట్నం మండలంలోని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లతో కలిసి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవపట్నం ప్రభుత్వ వైద్యాధికారి డా. గొట్టే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు ఆశా వర్కర్లు వెన్నెముకలాంటివారని అన్నారు. గర్భిణీల నమోదు, ప్రసవానికి ముందుఉతర్వాత సంరక్షణ, పిల్లల టీకాలు, పోషణపై అవగాహన, కుటుంబ నియంత్రణ, అంటువ్యాధుల నియంత్రణతో పాటు ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఆశా వర్కర్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధిలో వారి సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం ఆశా వర్కర్ల సేవలను గుర్తించి గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్‌ను ఆశా వర్కర్ల తరపున ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన కేశవపట్నం గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఒక బిడ్డ గర్భంలో ఉన్న దశ నుంచి ప్రారంభమై వ్యక్తి జీవితాంతం వరకు ఆశా వర్కర్లు ప్రజల ఆరోగ్యానికి నిరంతరం సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఓటర్ జాబితా సవరణ, ప్రభుత్వ కార్యక్రమాల అమలులోనూ ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సమ్మక్కఉసారలమ్మ జాతర ఏర్పాట్లపై అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆరోగ్య పరమైన అసౌకర్యాలు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని వైద్య అధికారులు, ఆశా వర్కర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెండవ వైద్యాధికారి డా. శ్రావణి, ఆయుష్ వైద్యురాలు డా. సంధ్య, మహిళా సూపర్వైజర్ సరోజన, హెల్త్ సూపర్వైజర్ అనిల్ కుమార్, ఎండీ మెయిన్ వార్డు మెంబర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం

- కొత్తకొండ వీరభద్ర స్వామి(జాతర) బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.
- అధికారులు సమన్వయంతో పని చేయాలి.
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**భీమదేవరపల్లి జనవరి 6 ( పీపుల్స్ డైరీ):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వీరభద్ర స్వామి 2026 (జాతర) బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు. సోమవారం వీరభద్ర స్వామి ఆలయాన్ని సందర్శించి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధ్యక్షతన (2026) జాతర ఏర్పాట్లపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర సమీపిస్తున్నందున భక్తులకు ఏర్పాటు చేసిన,చేయవలసిన సౌకర్యాలను గురించి అందరు ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో దేవాలయం తరపున చేయబోవు ఏర్పాట్ల గురించి



హనుమకొండ జిల్లా సహాయ కమిషనర్ శ్రీమతి రామాల సునీత..కలెక్టర్ కు వివరించారు. ముఖ్యంగా కొత్తకొండకు వచ్చు మార్గాలలో గుంతల పూడ్చివేత,పార్కింగ్ స్థలాల గూర్చి ప్రత్యేక శ్రద్ధ వహించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు. అన్ని శాఖల వారు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీమతి రామాల సునీత ,కొత్త కొండ గ్రామ సర్పంచ్ శ్రీమతి రమ రమేష్, ముల్కనూర్ ఎస్సై రాజు , ఎంపీడీఓ వీరేశం, ఎంపీఓ నాగరాజు, తహసిల్దార్ రాజేష్, మెడికల్ ఆఫీసర్ జ్యోతి,ఫైర్ అధికారి సుదర్శన్ రెడ్డి,ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య,సిబ్బంది రవీందర్ పాల్గొన్నారు.

# సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా కేతిరి లక్ష్మరెడ్డి..

## ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులు

**భీమదేవరపల్లి జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన ఏకగ్రీవ సర్పంచ్ కేతిరి లక్ష్మరెడ్డిని సర్పంచ్ ల ఫోరం మండల శాఖ అధ్యక్షునిగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ బి ఆర్ కే ఫంక్షన్ హాల్ లో భీమదేవరపల్లి నూతన సర్పంచుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కాంగ్రెస్ సీనీయల్ నాయకులు కేతిరి లక్ష్మరెడ్డిని, గొల్లపల్లి సర్పంచ్ నేతుల చంద్ర మోహన్ ప్రతిపాదించగా మాణిక్యాపూర్ సర్పంచ్ ముద్దసాని మమత సదానందం బలపరచగా, సమావేశానికి హాజరైన సర్పంచ్ లు చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఉపాధ్యక్షులుగా గద్ద కుమారస్వామి యాదవ్ బోయినీ మహేష్ గజ్జల సృజన రమేష్, గుగులోతు పూర్ణిమ రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిగా శిక ప్రదీప్ సంయుక్త కార్యదర్శిగా నేతల



మోహన్ కార్యదర్శులుగా బొల్లంపల్లి అజయ్ కుమార్ కొర్ర గోపాల్ , వంగ తిరుమల సురేష్ గౌడ్, మండల రజిత మహేష్ కోశాధికారిగా డప్పు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గడ్డం సుజాత రఘుపతి రెడ్డి, వూరడి భారతి జైపాల్ రెడ్డి, గూడేల్లి కల్పన తిరుపతిరెడ్డి, భూక్య సునీత మణికంత, ముద్దసాని మమత సదానందం సిద్దమల్ల రమా, రమేష్ , మేకల వెంకన్న బొల్లి మానస, ప్రశాంత్ గౌడ్, గోపగాని తిరుపతి గౌడ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, మాజీ నాయకులు కొలుగురి రాజు, మంగ రామచంద్రం, ఆదరి రవీందర్, ఊస కోయిల ప్రకాష్, డబ్బా శంకర్, పిడిశెట్టి కనకయ్య, మాదుగుల గోపి, కంకల సమ్మయ్య, మాదుల చింటూ ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లక్ష్మరెడ్డి మాట్లాడుతూ సహకారంతో భీంరెడ్డిపల్లి మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పరుచుకునే విధంగా సమిష్టి కృషితో ముందుల్దాం అని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సర్పంచ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మరెడ్డి తో పాటు నూతన కార్యవర్గాన్ని పలువురు శాలువాలతో సన్మానించారు..

# ప్రణవ్ ను కలిసిన సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ లు నాయకులు



**కమలాపూర్ జనవరి 6( పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండలంలోని సమ్మక్క సారలమ్మ జాతర కమిటీలకు నూతన అధ్యక్షులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసినారు ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రణవ్ బాబు కమలాపూర్, కన్నూరు గ్రామాలజాతర కమిటీ అధ్యక్షులకు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నీటి వసతి పారిశుధ్య నిర్వహణ కరెంటు సమస్యలు ఆరోగ్య సమస్యలు వంటివి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు కావలసిన అవసరాలు ఏమైనా ఉంటే నన్ను సంప్రదించి ఆ సమస్యలను పరిష్కారం చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కన్నూరు మరియు కమలాపూర్ సమ్మక్క సారక్క జాతర చైర్మన్లు అయినా పల్లె సంతోష్ గౌడ్, చేరాలా రోహిత్ ను ఆదేశించారు ఈ సందర్భంగా రెండు గ్రామాల జాతర కమిటీ చైర్మన్ లను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ కమలాపూర్ ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్ శ్రీనివాస్ పెరుమండ్ల పరుశరాములు ఇంద్రసేనారెడ్డి కన్నూరు మాజీ ఉపసర్పంచ్ నల్లని సురేష్ కమలాపూర్ వార్డు మెంబర్లు గంధసిరి అనిల్ జన్ను బిక్షపతి మౌటం కుమారస్వామి ఆడప్ శ్రీకాంత్ పుల్ల శోభన్ రామస్వామి వెంగళ విజయ్ శనిగర పవన్ గుంపుల అశోక్ బత్తుల చంద్రశేఖర్ పుల్ల రాజు రామస్వామి తదితరులు పాల్గొన్నారు

# మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**భీమదేవరపల్లి జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని భీమదేవరపల్లి, ముల్కనూర్( బాలురు మరియు బాలికలు), మల్లారం, కొత్తకొండ ఐదు జిల్లా పరిషత్ హై స్కూల్స్ లలో చదువుతున్న 81 మంది 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా కొత్తకొండ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లలో చదివే పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇస్తున్న మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని, విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడతాడని తెలిపారు. ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ 2011 విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నానని,గణితము సైన్స్ లలో టాలెంట్ టెస్టులు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బ ఎ ు వ ం త ం ల ం అందిస్తున్నారని,పదో తరగతిలో స్కూల్ టాపర్స్ కు మండల స్థాయిలో ప్రోత్సాహాలు ఇస్తున్నానని తెలిపారు ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు పదివేల పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




# మ్యాక సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**వీణవంక జనవరి 06 ( పీపుల్స్ డైరీ)** : మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఇటీవలే మరణించగా, సోమవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుని చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. ఈ పరామర్శలో సీనియర్ నాయకులు గెల్లు మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీపీ రేణుకా తిరుపతిరెడ్డి,గెల్లు రమేష్ యాదవ్, భాస్కర్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా వాడితే కఠిన చర్యలు ఎస్ఐ ఆవుల తిరుపతి



**వీణవంక జనవరి 06( పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలో చైనా మంజా (నైలాన్ దారాలు) వినియోగం పూర్తిగా నిషేధమని ఎస్ఐ ఆవుల తిరుపతి స్పష్టం చేశారు. పండగల సందర్భంగా గాలిపటాలు ఎగరేసే సమయంలో చైనా మాంజ వాడటం వల్ల పక్షులు,పశువులు, ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉందని తెలిపారు. గతంలో చైనా మంజా కారణంగా ప్రాణనష్టం కూడా సంభవించిన ఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. పండగల ఆనందం కోసం ఇతరుల కుటుంబాల్లో విషాదం నింపేలా ప్రవర్తించకూడదని ప్రజలకు సూచించారు. చైనా మంజా తయారీ, అమ్మకం, నిల్వ, వినియోగంలో పాల్గొంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కూడా ఈ విషయంలో జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు సహజమైన పత్తి దారంతో తయారైన మంజాను మాత్రమే వినియోగించి, సురక్షితంగా పండగలను జరుపుకోవాలని ఎస్ఐ ఆవుల తిరుపతి కోరారు. పోలీస్ శాఖకు సహకరించి, ఏమైనా చైనా మంజా విక్రయాల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని వారు అన్నారు.

# వడ్డేపల్లి బిక్షపతికి 50 కిలోల బియ్యం అందజేత.....

## హుస్నాబాద్ డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంఘం



**హుస్నాబాద్, జనవరి 6, ( పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్ డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంఘం మన సభ్యుడైనటువంటి వడ్డేపల్లి బిక్షపతి యూనియన్ తరపున నుంచి ఈరోజు ఉదయం 50 కిలోల రైస్ ఇవ్వడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు. అధ్యక్షులు మ్మిర రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి బైరగోని రాము, ఉపాధ్యక్షులు మ్మిర శ్రీనివాస్ యాదవ్, సలహాదారులు తాడూరి సురేష్, కళ్లెం లక్ష్మణ్, వేముల సంతోష్, పచ్చిమట్ల నరేష్, మాతంగి రాజు,పాల్గొన్నారు.

# పైపు లైన్ మరమ్మత్తులు చేసి తాగు నీటి సరఫరా చేసిన సర్పంచ్ దాట్ల వీరస్వామి



**వీణవంక జనవరి 06( పీపుల్స్ డైరీ) :** మండలంలోని కొండపాక గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా మానేరు నది నుంచి మంచినీటి సరఫరా నిలిచిపోయింది ఇటీవల ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ దాట్ల వీరస్వామి పైపులైన్ మరమత్తులు చేసి తాగునీటి సరఫరా చేసారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ పురేళ్ళ కుమార్ వార్డ్ నేబర్లు దాట్ల శ్రీనివాస్ పానుగంటి పోచయ్య మీడిదొడ్డి మధు గోదా సృజన మాజీ సర్పంచ్ దాట్ల మంగ గ్రామ సెక్రటరీ రేణుక గ్రామ ప్రజలు పాలుగోన్నారు. సర్పంచ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తకొండ జాతర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన..

## సెంట్రల్ జోన్ డీసీపీ కవిత



**భీమదేవరపల్లి జనవరి 6 ( పీపుల్స్ డైరీ) :** హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సెంట్రల్ జోన్ డీసీపీ కవిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కొత్తకొండ జాతర పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం వీరభద్ర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్,ముల్కనూర్ ఎస్సై రాజు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో సోలార్ లైట్ ఏర్పాటు...

### ఎలక్షన్ లో ఇచ్చిన మాట నెరవేర్చిన వార్డు మెంబర్



**భీమదేవరపల్లి జనవరి 06 (పీపుల్స్ డైరీ):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మల్లారం గ్రామంలో సొంత ఖర్చులతో 600 వాట్స్ సోలార్ వీధి దీపాన్ని 3వ వార్డ్ మెంబర్ ఏదునూరి శ్రీధర్ ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్లలో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం నెలరోజుల లోపే సోలార్ విధి దీపాన్ని పోచమ్మ గుడి ఆవరణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు... గ్రామ అభివృద్ధి కోసం నిత్యం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు..

# చల్లూరు లో ప్రజా బాట కార్యక్రమం




**వీణవంక జనవరి 06( పీపుల్స్ డైరీ :**మండలంలోని చల్లూరు గ్రామం లో విద్యుత్ శాఖ వారి ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా డి ఈ టెక్నికల్ ఉపేందర్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం చేయడం జరిగింది. చల్లూరు బస్టాండ్లో రోడ్డుకు ఆనుకొని ఉన్న ఎస్ ఎస్ 2 ట్రాన్స్ఫార్మర్ గద్దెని హైటు పెంచి ఎవరికి అపాయం లేకుండా చేయడం జరిగింది. అలాగే ఊరిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఓవర్ లోడ్ గా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి అదనపు ట్రాన్స్ఫార్మర్లు పెట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏ ఈ శ్రీనివాస్ సబ్ ఇంజనీర్ ఇంద్రకిరణ్ ఎస్ ఎల్ ఐ రామచంద్రం ఎల్ ఏం కిషన్ ఏ ఎల్ ఎం బాలరాజు యు ఏం శ్రీనివాస్ గ్రామ విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు. దీనికి సహకరించిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు గ్రామ వినియోగ దారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కీసర మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

### జోరుగా అమ్మకాలు సాగిస్తున్న వైనం

### మామూళ్ల మత్తులో అధికారులు ? అధికారులకు తెలిసే అమ్మకాలు అంటున్న స్థానిక ప్రజలు

**మేడ్చల్ కీసర జనవరి 06 (పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ జిల్లా: కీసర మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు.దర్జాగా మందు అమ్ముతున్న పట్టించుకోని అధికారులు. మద్యం అధిక ధరలకు విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నారు.దాబాలలో మద్యం ఏరులై పారుతున్న ఎక్కడా కనిపించని ఎక్సైజ్ అధికారులు. ఈ తతంగం అంత అధికారులకు తెలిసే జరుగుతుంద ? అంటున్నారు స్థానిక ప్రజలు. ఓ పక్క తమ ప్రాంతంలో వైన్స్ వద్దు అని ధర్నాలు చేస్తుంటే,ఇక్కడ మాత్రం అవన్నీ బేఖాతర్ చేసి దర్జాగా బెల్ట్ షాప్ లు నడిపిస్తున్నారు.అది సరిపోక ఎలాంటి అనుమతులు లేకుండా డాబా నడిపిస్తూ అమాయకులను ఆకర్షిస్తూ జేబు గుల్ల చేస్తున్నారు.గ్రామలలో ప్రజలు వైన్స్ లేదని సంబరపడ్డారు. అంతలోనే బెల్ట్ షాప్ లు ఓపెన్ చేసి అడ్డగోలుగా అమ్మకాలు సాగిస్తుండటంతో మండిపడుతున్న ప్రజలు. ఇక్కడ మద్యం ప్రియులకు ఎని టైం మద్యం దొరుకుతుందని అంటున్నారు మద్యం ప్రియులు. బెల్ట్ షాపులు తీసేయలని, బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు ప్రజలు.

# సమ్మక్క సారలమ్మ జాతర ఎర్పాట్లు వేగవంతం చేయాలి.



**శంకరపట్నం జనవరి:06 పీపుల్స్ డైరీ:** శంకరపట్నం: కేశవపట్నంలో సమ్మక్కఉసారలమ్మ జాతర ఏర్పాట్లను మరింత వేగవంతం చేయాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ సుప్రియ. మంగళవారం ఆమె కేశవపట్నంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సమ్మక్కఉసారలమ్మ గద్దెల ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలను ఆమె పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన వసతులు ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం సమ్మక్కఉ సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రాజేంద్రప్రసాద్, ఎంపీఓ ప్రభాకర్, ఈవో మారుతి రావు, ఉత్సవ కమిటీ ఛైర్మన్ గుర్రం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు విద్యార్థులకు అవగాహన చలా అవసరం

- జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు
- సంగారెడ్డి మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన
- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి



**సంగారెడ్డి జనవరి 06 పీపుల్స్ డైరీ :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం - 2026 ను పురస్కరించుకొని, నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలపై వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం ఈ రోజు సంగారెడ్డి మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కల్పించడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ అన్ని రంగాలలో మగవాళ్ళతో సమానంగా రాణిస్తున్న మహిళలు, మోటార్ రంగంలో కూడా మగవారికి సమానంగా రాణిస్తూ, స్కూటీ, కార్ డ్రైవింగ్ కూడా చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిభందనలు పాటించి, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించాలని, విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షతంగా ప్రయాణం చేయాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. అరుణ భాయ్, వైస్ ప్రిన్సిపల్ రామిరెడ్డి, కోఆర్డినేటర్ డా. వరలక్ష్మ, ప్రోగ్రాం ఆర్గనైజర్ శిల్పవల్లి, ట్రాఫిక్ ఎస్ఐ రాములు, సిబ్బంది, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీ నెరవేర్చిన కొండపాక సర్పంచ్ దాట్ల వీరస్వామి




**వీణవంక, జనవరి 6 (పీపుల్స్ డైరీ):** కొండపాక గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గ్రామానికి మానేరు నీరు తీసుకొస్తామని ఇచ్చిన తొలి హామీని గెలిచిన వెంటనే నెరవేర్చుతూ సర్పంచ్ దాట్ల వీరస్వామి తన మాటను నిలబెట్టుకున్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం మానేరు జలాలను కొండపాక గ్రామానికి తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలను ప్రారంభించారు. ఈ నిర్ణయంతో గ్రామంలో తాగునీరు, సమస్యలు శాశ్వతంగా పరిష్కారమయ్యే దిశగా కీలక అడుగు పడిందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల హామీల అమలే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ నాయకత్వంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాట్ల వీరస్వామి మాట్లాడుతూ,"ఎన్నికల సమయంలో ప్రజల కు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తాం.మని కొండపాక గ్రామ అభివృద్ధే మా లక్ష్యం. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ పురేళ్ళ కుమార్ వార్డ్ నేబర్లు దాట్ల శ్రీనివాస్ పానుగంటి పోచయ్య మీడిదొడ్డి మధు గోదా సృజన మాజీ సర్పంచ్ దాట్ల మంగ గ్రామ పంచాయతీ సెక్రటరీ రేణుక గ్రామస్తులు పాలుగోన్నారు.

# పాఠశాలలను పరిశీలించిన తనిఖీ బృందం



**హుజురాబాద్ జనవరి 06(పీపుల్స్ డైరీ) :** హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్యపల్లి ప్రాథమిక పాఠశాల డిపిఇపి మరియు ప్రాథమిక పాఠశాల ప్రతాప్ వాడ పాఠశాలలను జిల్లా తనిఖీ బృందం మంగళవారం పరిశీలించడం జరిగింది. తనిఖీలో భాగంగా పిల్లల యొక్క పఠన,రాత నైపుణ్యాలను మరియు చతుర్విధ ప్రక్రియలను పరిశీలించడం జరిగింది. ఎఫ్ ఎల్ ఎన్ అమలు తీరు పాఠశాలలో ఏ మేరకు జరుగుతుంది అనే అంశాలను క్షణ్ణంగా పరిశీలించడంతోపాటు బేస్ లైన్,మిడ్ లైను మరియు ఫార్మేటివ్ అసెస్మెంట్లకు సంబంధించిన పిల్లల సమాధాన పత్రాలను పరిశీలించి వాటికి సంబంధించిన గ్రేడింగ్ విధానాన్ని మదింపు చేయడం జరిగింది. పిదప ఉపాధ్యాయులు బోధన అభ్యసన ప్రక్రియల్లో అనుసరిస్తున్న అలైన్మెంట్ విధానమును గమనించడం జరిగింది. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పనితీరును, పాఠశాల భౌతిక అవసరాలను పరిశీలిస్తూ తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్, జిల్లా తనిఖీ నోడల్ అధికారి వేదాంతం ప్రశాంత్ కుమార్ సభ్యులు తాళ్ల తిరుపతి, గొడిశాల మహేందర్ సిఆర్పి రాజిరెడ్డి ప్రధానోపాధ్యాయులు ఆదాం,జ్యోతి రాణీ ఉ పాధ్యాయులు సత్యరాజశీ, కవిత తదితరులు పాల్గొన్నారు

# కొప్పూర్‌లో ఘనంగా పంచముఖ ఆంజనేయ స్వామి థథి స్నానాభిషేకం





**భీమదేవరపల్లి జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని కొప్పూర్ గ్రామ పరిధిలోని మంగళవారం రోజున గద్దల బండ హన్మంతు పురి పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో థథి స్నానాభిషేక వేడుకలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగాయి. నలు దిక్కుల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా శ్రీ శ్రీ మాధవనంద సరస్వతి స్వామి దివ్య ప్రవచనాలు ఉపదేశించారు. 1100 కిలోల పెరుగుతో పంచముఖ ఆంజనేయ స్వామికి విశేష అభిషేకం నిర్వహించారు. వేదమంత్రాల నడుమ జరిగిన ఈ అభిషేకాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చి ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ, మహా హారతి, తీర్థఉప్రసాద వినియోగం చేపట్టారు. అలాగే భక్తుల తో కలిసి శివనామ స్మరణం జపిస్తూ పాటలతో భజనలు చేశారు. థథి స్నానోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులకు అరిటాకు విస్తార విందుతో మహా అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తిథి స్నానోత్సవం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు కాసం రమేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో కాసం జ్ఞానేశ్వర్, కొప్పూర్ సర్పంచ్ గద్ద కుమారస్వామి, గద్ద సమ్మయ్య రాజమణి, గద్ద సంపత్, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, వంగ రవిందర్, దార్న శ్రీనివాస్,జేపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రవిందర్ రెడ్డి తిరుపతి, ప్రశాంత్, ఉపేందర్ శర్మ, ఎస్సైలు ఎం రాజు, దివ్య ఎఎస్సై రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.



## ఘనంగా రాణా ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నల్లబెల్లి, జనవరి 6(పీపుల్స్ డైరీ) :** బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు , రుద్రగూడెం ఉపసర్పంచ్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు,మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్, సింగిరెడ్డి యాదగిరి , మండల కార్యదర్శి ఓదెల అశోక్ ,కోశాధికారి మురికి మనోహర్ ,జిల్లా నాయకులు నాయకులు పెరుమాండ్ల కోటి , వల్లే పర్వాతలు ,నాగిరెడ్డి రాజిరెడ్డి ,యువ మోర్చా మండల అధ్యక్షులు తిమ్మాపురం శివ, మండల నాయకులు బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గొర్రెల మందపై కుక్కల దాడి

### 8 గొర్రెల మృతి

**గణపురం, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో వీధి కుక్కలు స్వైరవిహారం చేశాయి. సోమవారం అర్ధరాత్రి గ్రామానికి చెందిన మొగిలి రాజయ్య అనే రైతు నివాసంలోని గొర్రెల పాకపై కుక్కల మంద దాడి చేసింది. పాక చుట్టూ ఉన్న ఫెన్సింగ్ పీకేసి లోపలికి ప్రవేశించిన కుక్కలు గొర్రెలను కొరికి చంపాయి. ఈ దాడిలో సుమారు ఎనిమిది గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. సుమారు రూ. 50 వేల ఆస్తి నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు రాజయ్య కన్నీరుమున్నీరవుతున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి బాధితుడిని పరామర్శించారు. జరిగిన నష్టాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో కుక్కల బెడద పెరిగిపోతోందని, అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## రోడ్డు పనులు ప్రారంభం

**చిట్యాల, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషితో చిట్యాల స్మశాన వాటికకు వెళ్లే వాగు దారికి 70 లక్షల రూపాయలతో మంజూరైన రోడ్డు పనులను టౌన్ మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి పద్మ నరేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గంగాధర రవీందర్ యూత్ ప్రెసిడెంట్ అల్లం రాజు బుర్ర రాజకుమార్ రైతులు బుర్ర మొగిలి గోల్కొండ రాజు పాల్గొన్నారు.

## సీఐ, ఎస్ఐని కలిసిన అనిల్ యాదవ్



**చిట్యాల, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** మండల జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు గొర్రె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్ ఎస్ఐ శ్రావణ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మండలంలోని యాదవ సంఘం యొక్క సమస్యల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి జునువాల వివేక్ నైన్ పాక గ్రామ అధ్యక్షులు ఉమ్మణవేన రాజు కుమార్ బావు అనిల్ పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో మెరుగైన ఫలితాల దిశగా కృషి చేయాలి : కలెక్టర్

**మహబూబాబాద్, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** పది పరీక్షలకు సుమారు 60 రోజుల సమయం ఉందని, ఈ సమయాన్ని సమర్థమంతంగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించుకుంటే గొప్ప ఫలితాలను సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యా శాఖ అధికారి రాజేశ్వర్, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ విద్యా శాఖకు సంబంధించి పలు అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

# శాస్త్రీయ దృక్పథంకై విద్యార్థులు పోరాడాలి!

### సమ సమాజ స్థాపన దిశగా విద్యార్థులు సమాజాన్ని ప్రభావితం చేయాలి - వికాస్ వాజ్‌పాయ్

**మట్టెవాడ, జనవరి 06 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు వరంగల్ పట్టణ కేంద్రంలోని పోచమ్మమైదాన్ దగ్గర అబ్బూస్ ఫంక్షన్ హాలులో ఎంతో ఉత్సాహపరితంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభానికి ముందు పి.డి.ఎస్.యూ బిగి పిడికిలి జెండాను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఆహ్వాన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ తొలిపలుకులు మాట్లాడారు. అనంతరం ప్రతినిధుల సభ ప్రారంభమైంది. సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు అమరవీర సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించి జోహార్లు అర్పించింది. ఈ సందర్భంగా ప్రతినిధుల సభనుద్దేశించి ప్రారంభ ఉపన్యాసం జేఎన్.యూ ప్రొఫెసర్ వికాస్ వాజ్ పాయి మాట్లాడుతూ ప్రగతిశీల ఉద్యమాలకు ఆద్యం పోసిన ఒక విప్లవ విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూ అని కొనియాడారు. ఎంతో చరిత్ర కలిగిన విప్లవ విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు ప్రారంభ ఉపన్యాసం చేయడానికి నన్ను ఆహ్వానించినందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఒకపక్క ప్రభుత్వాలు విద్యార్థులకు శాస్త్రీయత లేని పాఠ్యాంశాలను చెప్పి కుల మత వర్గ ప్రాంత వివక్షతలను పునాది మెట్టుగా తమ యొక్క అధికారాన్ని చెలాయించుకునే రీతిలో విద్యా వ్యవస్థను తయారు చేసిందని తెలిపారు. ఈ వ్యవస్థలో విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వాల్సిన ప్రభుత్వాలు వాటిని కార్పొరేట్ వ్యాపార సరుకుగా మార్చాయనీ దుయ్యబట్టారు. ఎంతోమంది యువత ప్రభుత్వ వ్యతిరేక విధానాల మీద మాట్లాడాల్సినటువంటిది ఉన్నప్పటికీ నేడు వారందరిని మతం మత్తులో ఉంచి తమ యొక్క అధికారం చెలామణి చేసుకోవడానికి చైతన్యవంతమైన సమాజాన్ని రాకుండా రూపుమాపడానికి తమకున్న అన్ని అవకాశాలను ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. అనంతరం పీడీఎస్.యూ రాష్ట్ర నాయకురాలు దీపాలక్ష్మ అధ్యక్షతన ‹నూతన జాతీయ విద్యా విధానం- కర్తవ్యం› అనే అంశంపై హెచ్.సియూ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మనారాయణ మాట్లాడుతూ నూతన




జాతీయ విద్యా విధానం క్రమక్రమాన విద్యార్థులకు విద్యను దూరం చేస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ విద్య అందరి ద్రాక్షగా మార్చడానికి ప్రభుత్వం చేసిన కుట్రలో ఒక భాగమని దీని అమలును వ్యతిరేకించడమే ప్రగతిశీల విద్యార్థుల యొక్క కర్తవ్యమని ప్రబోధించారు. అంతేకాకుండా విద్యలో మతఛాందస భావజాలాన్ని చెప్పించి విద్యార్థుల మెదళ్లను మత ఉన్మాదులుగా మార్చే ప్రక్రియను బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తుందని దానికి వెసులుబాటుగానే నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చిందని తెలిపారు. పిడిఎస్.యూ ఈ 23వ రాష్ట్ర మహాసభల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా తీర్మానం చేసి రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మార్చాలని అదేవిధంగా ఆశిస్తూ భావజాలానికి వ్యతిరేకంగా ఉద్యమించే ప్రగతిశీల శక్తుల చైతన్యాన్ని పెంపొందించే దిశగా పోరాటాలను కర్తవ్యాలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జాతీయ నాయకులు పి.మహేష్, పిడిఎస్‌యూ జేఎన్‌యూ నాయకులు సౌరవ్, ఢిల్లీ నాయకులు రోహిత్, తమిళనాడు ఆర్.ఎస్.వై.ఎఫ్ బాలరాజు, పంజాబ్ స్టూడెంట్స్ యూనియన్ ధీరజ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు .భాస్కర్, ఎం.వినోద్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనగిరి మధు, జన్నా రాపు రాజేశ్వర్,డి.శ్రీకాంత్, మంద నవీన్, సంతోష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఆర్.గౌతమ్ కుమార్, జి.మ స్తాన్, జి.తిరుపతి, డి.ప్రణయ్ కుమార్, కే.శ్రీనివాస్, మామిడాల ప్రవీణ్. కోశాధికారి కే.రాణాప్రతాప్, ఆహ్వాన సంఘం నాయకులు రాచర్ల బాలరాజు, ఎలకంటి రాజేందర్, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్వయం సహాయక సభ్యులకు అక్షరజ్ఞానం అవసరం!

### అమ్మకు అక్షర మాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ గుండు సుధారాణి



**మట్టెవాడ, జనవరి 6 (పీపుల్స్ డైరీ):** స్వయం సహాయక సభ్యులకు (ఎస్.హెచ్.జీ) అక్షరజ్ఞానం అవసరం అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. వరంగల్ జిల్లా వయోజన విద్యాశాఖ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉల్లాస్ (ఉల్లాస్ - అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ)కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‹అమ్మకు అక్షరమా ల› కార్యక్రమ నిర్వహణలో భాగంగా అక్షరాస్యత అమలుపై మెప్మా -సిఆర్.పిలకు బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలోని మెప్మా సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో మేయర్ సుధారాణి మాట్లాడుతూ నగర వ్యాప్తంగా 13 పట్టణ సమాఖ్యలు ఉన్నాయని ప్రతి సమాఖ్య నుండి 3 ఎంపిక చేసి సిఆర్ పిలకు శిక్షణ అందచేసి వారి ద్వారా ఆయా ఎస్.హెచ్ జీలలో ఉండే నిరక్షరాస్యులను గుర్తించి ప్రాథమిక విద్యాజ్ఞానం అందించ డం జరుగుతుందని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పుస్తకాన్ని మేయర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి జోనా, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, జిల్లా వయోజన విద్య కోఆర్డినేటర్ రమేష్ రెడ్డి, డిఎంసి రజిత రాణి, టిఎంసి వెంకట్‌రెడ్డి, సిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు దర్గాను సందర్శించి భద్రత ఏర్పాట్లపై ఆరాదీసిన ఏఎస్పి

**కరీమాబాద్, జనవరి 6(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిచెందిన హాజ్రాత్ మాషోక్ రబ్బానీ రహ్మాతుల్లా అలై దర్గాను వరంగల్ నగరంలోని ఉర్సు దర్గాకు మంగళవారం వరంగల్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శుభం నగ్రాలే సందర్శించి భక్తుల భద్రత ఏర్పాట్లపై ఆరాతిసారు. ఈ సందర్భంగ ఏ. ఎస్. పి. రాబోయే ఉర్సు దర్గా ఏర్పాట్లను పరిశీలించి, భద్రతా, పరిపాలనా ఏర్పాట్లను గురించి సజ్జాదె జనాబ్ నవీద్ బాబా సాహెబ్, మరియు ఉబైద్ బాబా సాహెబ్‌లతో చర్చలు నిర్వహించారు. స్థానిక 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి దర్గా పిఠాధిపతులతో, ఏఎస్పి.లను పర్యవేక్షంచారు. వార్షిక సాండల్ ఉరూస్ వేడుకలు ఈ నెలలో పదకొండు, పన్నెండు తేదీలలో నిర్వహించనున్నట్లు దర్గా పిఠాధిపతులు తెలిపినట్లు కార్పొరేటర్ మారుపల్ల రవి తెలిపారు.



## ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయు లక్ష్యం

### క్యాలెండర్ ఆవిష్కరణలో డిసిఈబి సెక్రటరీ ఓంటేరు చంద్రశేఖర్

**రేగొండ, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** రేగొండ పీఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జగ్గయ్యపేట రేగొండ ఉన్నత పాఠశాలలలో పిఆర్టియు క్యాలెండర్‌ను డిసిఈబి సెక్రటరీ ఓంటేరు చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా పిఆర్టియు మండల అధ్యక్షుడు దుస్స సధాకర్ మాట్లాడుతూ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ ఉపాధ్యాయుల సంక్షమమే పరమావధిగా పిఆర్టియు సంఘం పనిచేస్తుందని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం చేత మూడు డిఏలు మంజూరు చేయించే విధంగా సంఘం కృషి చేస్తుందన్నారు. పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గిరిధర కృష్ణ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు పెండింగ్ బకాయిలను ఇవ్వాలని ఉపాధ్యాయుల కోసం పిఆర్టియు సంఘం సదా కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు రంజాన్ శ్యాంసుందర్ రెడ్డి, సదాశివుడు, సంధ్యారాణి, జి.విజిత, దేవేందర్, రంజాన్, శ్యాంసుందర్ రెడ్డి, సదాశివుడు, సంధ్యారాణి, జి.విజిత, చక్రధర్, తంగళ్ళపల్లి కుమార్, స్వామి, శ్రీధర్, శైలజ, కల్పన పాల్గొన్నారు.



## తడి, పొడి చెత్త అందజేతకు సహకరించాలి!

### 56వ డివిజన్‌లో తడి పొడి చెత్తపై అవగాహన కల్పించిన కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**మట్టెవాడ, జనవరి 06 (పీపుల్స్ డైరీ) :** రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ లు తడి, పొడి చెత్త అందజేతకు సహకరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం హన్మకొండ పరిధి 56వ డివిజన్ సురేంద్రపూరి కాలనీ ప్రాతంలో తడి పొడి చెత్తను వేరు చేసి అందించడంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది తడి పొడి చెత్తను వేరు చేసి అందించాలని అవగాహన కల్పిస్తూ స్థానికంగా ఉన్న రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్ తో పాటు అపార్ట్మెంట్ వాసులు ప్రతి ఇంటి నుండి తడి చెత్తను, పొడి చెత్తను తప్పనిసరిగా వేరు చేసి అందించేలా చూడాలన్నారు. అంతే కాకుండా హానికర(హజార్డస్) చెత్తను వేరుగా అందజేయాలని అన్నారు. గోపాల్‌పూర్ 60 ఫీట్ రోడ్డు ప్రాంతంలోని సురేంద్రపూరి కాలనీలో స్థానికుల అవసరాల మేరకు డ్రైన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డిఈ రవికిరణ్, శానిటరీ సూపర్ వైజర్ నరేందర్, టిపిఎస్ సతీష్, శానిటరీ ఇన్స్పెక్టర్ భాషానాయక్ , ఆస్కి ప్రతినిధి డాక్టర్ రాజ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త తరలింపు వాహనాలకు ప్రత్యామ్నాయ వాహన ఏర్పాట్లు చేయండి!

### వాహన షెడ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మేయర్ గుండు సుధారాణి



**మట్టెవాడ జనవరి 6 (పీపుల్స్ డైరీ):** చెత్త తరలింపు వాహనాలకు ప్రత్యామ్నాయ వాహన ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. హన్మకొండలోని బాలసముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న వాహన షెడ్‌ను మేయర్ సుధారాణి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వెహికల్ షెడ్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ర్యాంపు శ్రీకు మరమ్మత్తులు పూర్తిచేసి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. ర్యాంపు ప్రాంతంలో ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరచాలని తెలిపారు. చెత్త తరలింపు వాహనాలకు ఎప్పటికప్పుడు మరమ్మత్తులు పూర్తి చేసేలా చూడాలని చెత్తను తరలించే బడా వాహనాలు జెసిబిల షెడ్యూల్‌ను ఎప్పటికపుడు అందచేయాలని అన్నారు. ఏదైనా వాహనము మరమ్మతుకు గురి అయినప్పుడు అట్టి వాహన స్థానంలో ప్రత్యామ్నాయ వాహన ఏర్పాటు ఉండేలా శానిటరీ ఇన్స్పెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని మేయర్ సుధారాణి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈలు మహేందర్, మాధవిలత, డిఈలు రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి, సారంగం, సంతోష్ కుమార్, శానిటరీ సూపర్ వైజర్లు నరేందర్, గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**కరీమాబాద్, జనవరి 6(పీపుల్స్ డైరీ) :** వరంగల్ నగరంలోని 36వ డివిజన్ చింతల్ ప్రాంతంలో సోమవారం అర్థరాత్రి విద్యుత్ షాక్ సర్క్యూట్ వలన నిరుపేద కుటుంబానికి చెందిన వల్ల ఏం డి. సర్వర్ ఇల్లు కాలిపోయింది. విషయం తెలుసుకున్న స్థానిక సామజికవేత్త, సంఘ సంస్కర్త, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాధితుడి ఇంటికి మంగళవారం స్వయంగా వెళ్లి ఆర్థిక సహాయం అందచేస కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించారు.



# చేయూత పెంపునకు ప్రభుత్వం సిద్ధం..?

**చిట్యాల, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తున్న ట్లు పింఛన్ల పెంపుకు సిద్ధం అవుతున్నట్లు తెలు స్తుంది. ఎన్నికల హామీలను అమలు చేయడమే లక్ష్యంగా చేయూత (ఆసరా) పింఛన్ల పెంపుతో దివ్యాంగుల కోసం ప్రత్యేక సంక్షమ పథకా లను అమలు చేస్తుంది. ఈ క్రమం లోనే ముఖ్యంగా దివ్యాంగులకు నెలకు రూ.6,000 పింఛన్ అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు ఇతర వర్గాలకు ప్రస్తుతం

## ముందుగా దివ్యాంగులకే
### మాట నిలబెట్టుకోనున్న ప్రజా ప్రభుత్వం

ఇస్తున్న రూ.2,016 పింఛన్‌ను రూ.4,000కు అలాగే దివ్యాంగులకు ప్రస్తుతం అం దుతున్న రూ.4,016 పింఛన్‌ను రూ.6,000 పెంచే దిశగా ఆర్థిక శాఖతో కలిసి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలుస్తుంది. చేయూత పింఛన్ల పెంపు అది ఏ నెల నుండి అమలు చేస్తారనే అంశంపై ప్రభుత్వం నుండి క్లారిటీ రావాల్సి ఉంది. అధికారిక ప్రకటన త్వరలో రానుందని దీనిపై అధికార వర్గాలు త్వరలో ప్రకటన చేయనుందని సమాచారం.

## ఆర్థిక శాఖ ప్రణాళిక

ఎన్నికల హామీ మేరకు వృద్ధులు, ఇతర వర్గాలకు ఇస్తున్న రూ.2,016 పింఛన్‌ను రూ.4,000కు, దివ్యాంగులకు అందుతున్న రూ.4,016 పింఛన్‌ను రూ.6,000కు పెంచే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఆర్థిక శాఖ ప్రణాళికల మేరకు ముందుగా దివ్యాంగులకు పెంపు అమలు చేసి ఆ తర్వాత దశలవారీగా మిగిలిన వర్గాలకు వర్తింపజేయా లని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. పింఛన్లతో పాటు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే అంశంపైనా ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.






## 44 లక్షల మంది

హైదరాబాద్ మలక్‌పేటలోని దివ్యాంగుల సంక్షమ శాఖ కార్యాలయంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జయంతి కార్యక్ర మంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దివ్యాంగుల సంక్షమానికి తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 44 లక్షల మంది వివిధ వర్గాల ప్రజలు చేయూత పింఛన్లను పొందుతున్నారని గుర్తు చేశారు. పింఛన్లతో పాటు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే అంశంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఫోన్‌లో చర్చించామని త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుళ్లి నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు.

## మరో లక్ష రూపాయల ప్రోత్సాహకం

విద్యా రంగంలోనూ కీలక మార్పులు రానున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అంధులు బధిర విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల లను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తు న్నారు. అలాగే ఇప్పటివరకు పదో తరగతి వరకే పరిమితమైన బ్రెయిలీ లిపి పుస్తకాలను ఇంటర్మీడియ ట్ డిగ్రీ స్థాయి వరకు విస్తరించనున్నారు. దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా దాదాపు 8 వేల మందికి ఉచితం గా సహాయక పరికరాలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. అంతేకాకుండా దివ్యాంగ జంటల వివాహాలకు కల్యాణలక్ష్మి పథకంతో పాటు అదనంగా మరో లక్ష రూపాయల ప్రోత్సా హకం అందజేస్తు న్నట్లు మంత్రి తెలిపారు.

పాటు

కొత్తగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామసభల ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఈ చర్యలు అమలైతే రాష్ట్రంలోని లక్షలాది దివ్యాంగ కుటుంబాలకు ఆర్థికంగా సామాజి కంగా పెద్ద ఊరట లభించనుందని ప్రభుత్వం భావి స్తోంది. పింఛన్ల పెంపు కోసం అర్హులైన లబ్ధిదారులు కోటి ఆశలతో ఎదురుచూ స్తున్నారు. అలాగే చేయూత పింఛన్లకు కొత్తగా దరఖాస్తులు చేసు కోవడానికి సంబంధిత సైట్ ఓపెన్ చేసి కొత్తగా దరఖాస్తుదా రులు దరఖాస్తు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అర్హులైన లబ్ధిదారులు కోరుతున్నారు.

# పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

## టీఆర్టీఎఫ్ మండల అధ్యక్షుడు కుమారస్వామి.

**గణపురం, జనవరి 06 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టీఎఫ్) మండల అధ్యక్షుడు ఇజగిరి కుమారస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిఆర్టీఎఫ్ 2026 నూతన క్యాలెండర్‌ను ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షుడు ఇజగిరి కుమార స్వామి మాట్లాడుతూ... సీపీఎస్ వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక నష్టానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పదవీ విరమణ చేసిన వారికి ఆర్థిక భరోసా



కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్పీపీఎస్ఈ యూ జిల్లా అధ్యక్షుడు ఎండి దిల్షాద్, ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి, జలంధర్, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, దేవేందర్, పీడి సరిత తదితరులు ఉన్నారు.

# సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తాం

**చిట్యాల, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** మండల ఫోటో అండ్ వీడియోగ్రఫీ సంఘం అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అధ్యక్షులు చింతల రమేష్, కోశాధికారి మాచర్ల సంజీవ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మంగళవారం ప్రధాన కార్యదర్శి కట్కూరి రమేష్ ఆధ్వర్యంలో సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కోశాధికారి మాచర్ల సంజీవ్ బయ్యగాని సందీప్‌లకు శాలువాతో ఘనంగా సత్కరించి స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పై ప్రేమతో సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకొని బాధ్యతలు ఇచ్చినప్పటికీ అభివృద్ధి పదంలో ముందుకు తీస్తుళు న్నామని అలాగే మన కమిటీ సభ్యులు సంఘం అభివృద్ధి కోసం సానుకూలంగా స్పందిస్తు న్నారని ఇకముందు కమిటీ సభ్యులు చెప్పిన ప్రకారంగా స్పందిస్తూ మసులుకుంటే సంఘం అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు బండి రాజు ప్రచార కార్యదర్శి సరిగోమ్ముల రాజేందర్ పుల్ల రవితేజ మెరుగు మహేందర్ టేకు రవి ఆరేపల్లి లక్ష్మణ్ టేకు సతీష్ బండి రాజు గుర్రపు తిరుపతి పుప్పాల నరేష్ సిరంగి ప్రశాంత్ మియాపురం రాజేంద్ర చారి కొల్లూరి అశోక్ మేదరి సునీల్ నరేందుల రాజు నోముల కిరణ్ ఈరవేణి సాంబయ్య కట్కూరి రాజు కండే రమేష్ చిన్నల సాయి కృష్ణ సకినాల రాకేష్ చిన్నమల్ల అనిల్ కుమార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# తహశీల్‌లో జేసీ ఆకస్మిక తనిఖీలు



**ఆత్మకూరు, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** ఆత్మకూరు తహసీల్దార్ కార్యాల యంలో జాయింట్ కలెక్టరు ఎన్ రవి ఆకస్మీక తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించి పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. మంగళవా రం ఆత్మకూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను, సాదాబైనామా లను, 22 రికార్డులను, సర్టిఫైట్స్, తనిఖీలు చేసిన అనంతరం అధికారులతో మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాదాబైనామాలను పరిశీలించి రైతుల సమస్యలను వెంటనే పరిష్క రించాలని అలాగే ప్రభుత్వ భూములను రక్షంచాల్సిన బ్యాధత రెవెన్యూ అధికారుల పై ఉందని ఎక్కడ సెంట్ భూమికి కూడా వదలవద్దని జాయింట్ కలెక్టరు అధికారులకు సూచించిన్నట్లు తెలిసింది. ఇప్పటికే మండలంలో ప్రభుత్వలు కబ్జాలకు గురయిన్నట్లు మా దృష్టికి వచ్చింది. వాటిని ఎట్టి పరిస్థితిలో వదలవద్దని అధికారులకు అదేశాలను జారీ చేసిన్నట్లు తెలిసింది. ఈ తనిఖీలో తహసీల్దార్ జగన్మోహన్రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ భాస్కరాచారి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

**మహబూబాబాద్, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సన్నాహక ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్పష్టం చేశారు. తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలన్నారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఓటరు జాబితాపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పొలిటికల్ పార్టీల ప్రతిని ధులతో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా బీఎల్ఓలతో మ్యాపింగ్ ను పక్కాగా జరిపిం చాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా పూర్తి వివరాల పరిశీలన జరపాలని ఆదేశించారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పిదాలు ఉండకూ



డదని, ఒత్తిళ్ళు, ప్రలోభాలకు లొంగకుండా పూర్తి పారదర్శకంగా జాబితా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితాలో బోగస్ ఓటర్లు ఉండరాదన్నారు. కొత్తగా విలీనం అయిన ప్రాం తాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, క్షత్రస్థాయి లో పరిశీలన జరపాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ, అనిల్ కుమార్, డిపిఓ హరి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సిపిఓ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి మారినేని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సురేష్ నాయుడు, అజయ్, శ్యామ్, రాజమౌళి, బొమ్మ వెంకటేశ్వర్లు, ఫరీద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బజ్జుతండలో బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ



**నల్లబెల్లి , జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** నల్లబెల్లి మండల కేంద్రంలోని బజ్జుతండ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు, బాలింతలకు బజ్జుతండ సర్పంచ్ జాటోత్ రవి చిన్న రాథోడ్. దుస్తులు మరియు బాలామృతాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలోని బాలింతలు పౌష్టికాహారం తీసుకొని రక్తహీనత సమస్యను అధిగమించాలని ఆమె సూచించారు. బాలామృతం కేవలం పిల్లల ఆహారంగా మాత్రమే కాకుం డా, పోషకాహార లోపాన్ని తగ్గించడంలో క్యాలరీల అధిక సాంద్రత కలిగిన ఆహారం కావున, పోషకాహార లోపం ఉన్న పిల్లల మానసిక మరియు శారీరక ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడు తుంది. పోషకాహారం తీసుకున్నప్పుడే గర్భిణులకి రక్తహీనత సమస్య రాకుండా ఉంటుందని, పుట్టబోయే బిడ్డ సైతం ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హేమలత,ఉప సర్పంచ్ తేజవత్ గణేష్,వార్డుమెంబెర్ తేజవత్ వెంకట్రాం,జాటోత్ లాలు,బాలు తదితరులు పాల్గొన్నారు..

# సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తాం

**చిట్యాల, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** మండల ఫోటో అండ్ వీడియోగ్రఫీ సంఘం అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అధ్యక్షులు చింతల రమేష్, కోశాధికారి మాచర్ల సంజీవ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మంగళవారం ప్రధాన కార్యదర్శి కట్కూరి రమేష్ ఆధ్వర్యంలో సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కోశాధికారి మాచర్ల సంజీవ్ బయ్యగాని సందీప్ లకు శాలువాతో ఘనంగా సత్కరించి స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పై ప్రేమతో సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకొని బాధ్యతలు ఇచ్చినప్పటికీ అభివృద్ధి పదంలో ముందుకు తీస్తుళ్తున్నామని అలాగే మన కమిటీ సభ్యులు సంఘం అభివృద్ధి కోసం సానుకూలంగా స్పందిస్తున్నారని ఇకముందు కమిటీ సభ్యులు చెప్పిన ప్రకారంగా స్పందిస్తూ మసులుకుంటే సంఘం అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు బండి రాజు ప్రచార కార్యదర్శి సరిగోమ్ముల రాజేందర్ పుల్ల రవితేజ మెరుగు మహేందర్ టేకు రవి ఆరేపల్లి లక్ష్మణ్ టేకు సతీష్ బండి రాజు గుర్రపు తిరుపతి పుప్పాల నరేష్ సిరంగి ప్రశాంత్ మియాపురం రాజేంద్ర చారి కొల్లూరి అశోక్ మేదరి సునీల్ నరేందుల రాజు నోముల కిరణ్ ఈరవేణి సాంబయ్య కట్కూరి రాజు కండే రమేష్ చిన్నల సాయి కృష్ణ సకినాల రాకేష్ చిన్నమల్ల అనిల్ కుమార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# పేపర్ కప్పుల్లో టీ ఆరోగ్యానికి హానికరం



## తస్మాత్ జాగ్రత్త అంటున్న నిపుణులు
## మైక్రో ప్లాస్టిక్‌తో పొంచి ఉన్న ముప్పు
## పేపర్ కప్పులను నిషేధించాలని
## సామాజిక కార్యకర్తల డిమాండ్

**నల్లబెల్లి, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** ఏ చాయి చటుక్కునా తాగరాభాయ్.. అంటూ చాలా మంది టీ లవర్స్ రోజుకు నాలుగైదుసార్లు టీ లాగించేస్తుంటారు. ఉదయం, సాయంత్రం ఇంట్లో తాగే టీ లతోపాటు వీలు దొరికినా, ఫ్రెండ్స్ కలిసినా.. మీటింగ్కు వెళ్లినా.. బయట టీ తాగుతుంటారు. కొంతమంది కాఫీ, పాలు తాగుతారు. అయితే బయట ఈమధ్య చాలా మంది పేపర్ కప్స్ వాడుతున్నారు. హొటళ్ల యజమానులు. గాజు గ్లాసులు, పింగాణీ కప్పులను సరిగా శుభ్రం చేయకపోవడం ఇందుకు ఒక కారణమైతే.. కరోనా తర్వాత ఈ జాగ్రత్తలు మరింత పెరిగాయి. దీంతో ఎప్పుడు టీ తాగినా పేపర్ కప్ లో పోయమని అడిగి మరీ తాగుతున్నాం. కానీ పేపర్ కప్పుల్లో టీ తాగడం చాలా డేంజర్ అంటున్నారు నిపుణులు, పరిశోధకులు.

## పేపర్ కప్‌లో ప్లాస్టిక్..

పేపర్ కప్పు అనగానే పూర్తిగా పేపర్‌తో తయారు చేస్తామని భావిస్తాం. కానీ, ఇది పూర్తిగా పేపర్‌తో తయారు కాదు. పేపర్ తో తయారు చేస్తే అది వేడి టీ పోస్తే అలాగే నిలబడి ఉండదు. అలా నిలబడి ఉండడానికి కారణం అందులో కూడా ప్లాస్టిక్ లేయర్ ఉంటుంది.

## ఐఐటీ ఖరగ్‌పూర్‌లో పరిశోధన..

తాజాగా పేపర్ కప్పుల వినియోగంపై ఐఐటీ ఖరగ్ పూర్ వారు ఇటీవల పరిశోధన చేశారు. ఇలాంటి కప్స్ వేడివేడి టీ, కాఫీ, పాలు పోసిన 16 నిమిషాల తర్వాత 25 వేల మైక్రాన్ సైజు పార్టికల్స్ టీ లేదా కాఫీలో కలుస్తున్నట్లు గుర్తించారు. ఆయాన్స్, టాక్సిక్ హెవీ మెటల్స్ ఇందులో కలిసిపోతాయి.

## ఏం జరుగుతుందో తెలుసా..

ఇలాంటి ప్లాస్టిక్ మిక్స్ అయి ఉన్న పేపర్ కప్స్ టీ తాగడం వలన మనకు గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందట. బీపీ రావడానికి అవకాశాలు పెరుగుతాయట. గుండెపోటు గురయ్యేవారిలో చాలా మందికి ఈ కారణం కూడా ఒకటని ఖరగ్ పూర్ పరిశోధకులు తేల్చారు. పేపర్ కప్పుల్లో టీ తాగితే అనారోగ్యం కొని తెచ్చుకున్నట్లేనని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఒకసారి వాడి పడేసే (డిస్పోజబుల్) పేపర్ కప్పుల్లో మూడుసార్లు 100మి.లీ చొప్పున టీ తాగడం వల్ల 75వేల అతిసూక్ష్మ హానికర ప్లాస్టిక్ కణాలు మన శరీరంలోని వెళతాయని ఖరగ్ పూర్ ఐఐటీ పరిశోధకులు తెలిపారు. 80-90 డిగ్రీల సెంటీగ్రేడ్ వేడి కలిగిన 100మి.లీ ద్రవ పదార్థం ద్వారా దాదాపు 25వేల మైక్రాన్ల ప్లాస్టిక్ కణాలు మనలోకి చేరతాయని చెప్పారు. మరి మీరు ఇలాంటి కప్పుల్లో టీ, కాఫీ, పాలు తాగడం ఇప్పటి నుంచే మానేయడం చాలా మంచిది.

# సీపీఐ శత వసంతాల బహిరంగ సభను జయప్రదం చేయాలి



**ఏన్కూరు. జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** జనవరి 18న ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే శత వసంతాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ శతవసంతల బహిరంగ సభను విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా భారత కమ్యునిస్ట్ పార్టీ ఆద్వర్యంలో సతుపల్లిలో ప్రారంభమైన ప్రచార జాత ఏన్కూర్ మండలంలోకి వచ్చిన సందర్భంగా మండల సమితి వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏన్కూర్ ప్రధాన సెంటర్ లో జరిగిన మీటింగ్ లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో 100 సం రాలు చరిత్ర గల పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమే అధికారం ఉన్న లేకపోయినా పేద ప్రజల పక్షన పోరాటం నిర్వహించిందని, ఆనేక హక్కులను సాధించిందని చట్ట సభల్లో అనేక సంక్షమ చట్టాలను అమలు చేయించడం లో కీలక పాత్ర పోషించిదని, దేశ స్వాతంత్ర్య పోరాటం,తెలంగాణ సాయుధ పోరాటశీ తో పాటు దేశంలో జరిగిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమే అన్నారు.దేశంలో భూసంస్కరణలు , బ్యాంకులు జాతీయకరణ, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం వంటి చట్టాలు రావడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకం అన్నారు.దేశం కోసం ఆనేక మంది కమ్యూనిస్టులు త్యాగాలు చేసిన పార్టీ గా చరిత్రలో నిలిచిందన్నారు. చరిత్ర లేని పార్టీలు దేశాన్ని పరిపాలిస్తున్నాయన్నారు. చరిత్రలో ఎక్కడ జరగని రీతిలో జనవరి 18 న ఖమ్మం లో లక్షలాది మంది తో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనికి రాష్ట, దేశ, విదేశాల నుంచి లక్షల్లో కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలు పొల్గుంటున్నా రని ఏన్కూర్ నుండి కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట నాయకులు సింగు నరసింహారావు, సీతా మహాలక్ష్మి, సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, జిల్లా నాయకులు అమరనేని వీరభద్రం,తెప్పల సత్యం,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మద్దోజ్ శ్రవణ్,మండలసహాయ కార్యదర్శి బనోత్ రాంబాబు నాయకులు మధినేని వెంకన్న, పొన్నం రాంబాబు, నాగేశ్వరరావు, మల్లైన కృష్ణ, రమేశ్, నర్సింహారావు,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మారావుపేటలో విద్యుత్ శాఖ ప్రజాబాట

### విద్యుత్ లైన్‌ను ప్రారంభించిన ఎస్ఈ

**ఏన్కూరు, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామంలో మంగళవారం విద్యుత్ శాఖ ప్రజాపాట కార్యక్రమాన్ని జిల్లా ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసచారి ప్రారంభించారు. తిమ్మారావుపేట నుండి ముచ్చర్ల వరకు 77 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 33 వి విద్యుత్ లైన్ ను ఎస్ ఈ ప్రారంభించారు. ట్రాన్స్ఫార్మర్ల మెయింటెనెన్స్ తో పాటు కొత్త ఎర్త్ పైపులు, ఎర్త్ వైర్ లూస్ లైన్ లు లాగటం జరిగిందని అధికారులు తెలిపారు. విద్యుత్ శాఖ ప్రజావాట కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో మంగళ, గురువారం, శనివారం షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ ఎమ్మార్టి, కన్స్ట్రక్షన్ అధికారి బద్రుపవర్, డి ఈ రమేష్, ఏఈ ఉమాకాంత్, సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ గొంది శ్రీను, గ్రామస్తులు రామకృష్ణ, మౌలానా, చారి, శ్రీకాంత్, రామకృష్ణ, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన




**పినపాక, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, ఇ బయ్యారం ఎక్స్ రోడ్ నందు గల ఎక్సలెంట్ భాష హైస్కూల్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు- 2026 సందర్భంగా ఆర్టిఏ భద్రాచలం యూనిట్ కార్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉమర్ ఫరూక్ విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, కారు, ఇతర వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు. మైనర్లు వాహనాలు నడపకూడదని విద్యార్థులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలిసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ సురక్షతమైన ప్రయాణాన్ని సాగిస్తామని విద్యార్థుల చేత రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్, నర్సారెడ్డి, నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఈవీఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

### నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి మెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మొగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టుల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, ఎఫ్ఎల్సి చేపట్టుటకు కావాల్సిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, ఆర్అండ్‌బి డిఇ లఖన్ నాయక్, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్అండ్‌బి ఏఇ లలిత, అధికారులు తదితరులున్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు : సీపీ



**ఖమ్మం, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** కోడి పందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని.. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు జరగకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా గతంలో కోడిపందేలు, పేకాట స్థావరాలు నిర్వహించిన వారిని బైండోవర్ చేయాలని, అదేవిధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. టాస్క్ ఫోర్స్, నిఘా విభాగాలు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి కోడిపందాలను కట్టడి చేయాలని ఆదేశించారు.

### చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చర్యలు

పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగురవేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా (సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది. ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## జిల్లాలో పుష్కలంగా యూరియా స్టాక్

### 11,817 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలో యూరి యా స్టాక్‌పై దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని, జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన మేర స్టాక్ పుష్కలంగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేప ట్టామని, మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంచి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తు తం ఖమ్మం జిల్లాలో 11 వేల 817 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటి వరకు రైతులకు 25 వేల 773 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆకేరు వాగుపై ఇసుక దోపిడీ!

### అక్రమ అనుమతుల ముసుగులో రవాణా అధికారుల పాత్రపై అనుమానాలు



**నర్సింహులపేట, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** నర్సింహులపేట మండల పరిధిలోని ఆకేరు వాగు ప్రాంతం అక్రమ ఇసుక రవాణాకు కేంద్రంగా మారుతోంది. అనుమతులు ఒక ప్రాంతానికి తీసుకుని, ఇసుకను మరో ప్రాంతానికి తరలిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ రవాణాలో అధికారులు కావాలనే తప్పుదోవ పడుతున్నారా? లేక వారి అండదండలతోనే ఇసుక మాఫియా యథేచ్ఛగా వ్యవహరిస్తోందా? అన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. మానుకోట శివారులోని పరిసర ప్రాంతాల్లో కుప్పలు కుప్పలుగా ఇసుక డాంపులు దర్శనమివ్వడం అక్రమ కార్యకలాపాలకు నిదర్శనంగా మారింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఇసుక తరలింపు కొనసాగుతుండగా, పగటి వేళల్లో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ఇంత జరుగుతున్నా పర్యవేక్షణ ఎక్కడ? చర్యలు తీసుకునే అధికారులు ఎవరు? అన్న ప్రశ్నలు స్థానికుల్లో తలెత్తుతున్నాయి. ఆకేరు వాగు పరిధిలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలపై సంబంధిత శాఖలు వెంటనే స్పందించి కఠిన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## క్రీడాస్ఫూర్తితో పోటీ పడాలి : ఎమ్మెల్యే



**పినపాక, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** 69వ జాతీయ అండర్-17 బాలుర కబడ్డీ పోటీలలో పాల్గొనడానికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పినపాక నియోజకవర్గానికి విచ్చేస్తున్న క్రీడాకారులందరికీ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హృదయపూర్వక స్వాగతం పలికారు. క్రీడలు యువతలో క్రమ శిక్షణను, ఐక్యతను, పోటీ మనోభావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు పినపాక వేదిక కావడం గర్వకారణమని తెలిపారు. దేశవ్యాప్తంగా వచ్చిన యువ క్రీడాకారులు తమ ప్రతిభను చాటుతూ క్రీడాస్ఫూర్తితో పోటీ పడాలని ఆయన ఆకాంక్షంచారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి జాతీయ స్థాయి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని, క్రీడాకారులందరికీ అవసరమైన సౌకర్యాలు, భద్రత, ఆతిథ్యం కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ జాతీయ కబడ్డీ పోటీలు ప్రతి క్రీడాకారుడి జీవితంలో ఒక మధుర జ్ఞాపకంగా నిలవాలని, పినపాక గడ్డపై ఆడిన ప్రతి ఆటగాడు తన రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



**నర్సింహులపేట, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** నర్సింహులపేట మండలంలోని పెద్దనాగారం స్టేజి గ్రామపంచాయతీ పరిధికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భానోత్ భాస్కర్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబా ద్‌లోని మంత్రుల క్వార్టర్స్‌లో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజ ల సంక్షమం, అభివృద్ధి దిశగా పాలన సాగిస్తోంద న్నారు. ప్రభుత్వ సంక్షమ పథకా లు ప్రజల్లో విశేష స్పందన పొందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, సేవాలాల్ మండల అధ్యక్షుడు భూక్య దేవిలాల్, భూక్య హరిలాల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు సీఎం రేవంత్

**ఖమ్మం, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి హాజరుకానున్నారు. జనవరి 18న యస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభలో సిఎం పాల్గొంటారని ఉత్సవాల ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. హైదరాబాద్ నుంచి రెండు గంటలకు ఖమ్మం చేరుకుంటారని ఖమ్మంలో బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం ఖమ్మం నుంచి మేడారం వెళ్లనున్నట్లు హేమంతరావు తెలిపారు. శతాబ్ది ఉత్సావాల ముగింపు సందర్భంగా జరిగే సభకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని తెలిపారు. సిపిఐ జాతీయ నాయకత్వంతో పాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరు కానున్నారని హేమంతరావు తెలిపారు.

## విద్యుత్ వినియోగంలో అప్రమత్తత అవసరం...



**నల్లబెల్లి, జనవరి 6 (పీపుల్స్ డైరీ) :** రైతుల సంక్షమమే ధ్యేయంగా, మెరుగైన విద్యుత్ ను అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ ముందుకు సాగుతుందని ఎన్పీడీసీఎల్ నల్లబెల్లి ఏఈ మధుకర్ అన్నారు . ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యుత్ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా నల్లబెల్లి మండల కేంద్రంలోని కొండలపల్లె గ్రామ పరిధిలో విద్యుత్ అధికారులు చేపట్టారు. ఏఈ మధుకర్ పర్యవేక్షణలో విద్యుత్ సిబ్బంది కొండాయిల్ పల్లి గ్రామంలో పర్యటించి విద్యుత్ సమస్యల పరిష్కారానికి మంగళవారం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఈ ఆధ్వర్యంలో విద్యుశాఖ సిబ్బంది, ఉన్నత ఆదేశాల మేరకు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించారు. పగిలిన స్విచ్ బోర్డులు, అతుకులు ఉన్న వైర్లను వెంటనే తొలగించి కొత్తవి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి బయట కచ్చితంగా ఃఎర్త్ః ఉండాలని, లేని పక్షంలో వెంటనే ఎర్త్ ఫిట్ చేయించుకోవాలన్నారు. తడి చేతులతో విద్యుత్ పరికరాలను ముట్టుకోవడం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్లను అరికట్టడానికి ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఎసిబి, బ్రేకర్ లను వాడాలన్నారు.లో ఓల్టేజ్ సమస్యలు, లూస్ వైర్లు, విద్యుత్ సరఫరాలో అంతరాయం, బిల్లులు ఎక్కువగా లేదా తక్కువగా రావడం, ట్రాన్స్ఫార్మర్లలో లోపాలు, కరెంట్ వైర్లపై ఉన్న చెట్ల కొమ్మలు, ఇండ్లపై నుంచి వెళ్తున్న 11 కేవీ లైన్లు, రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంభాల సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నేరుగా వ్యవసాయ క్షత్రాలను సందర్శించినట్లు పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తినా వెంటనే 1912 టోల్ ఫ్రీ నెంబర్(1912) కి ఫిర్యాదు చేయాలని కోరారు. రైతులు వ్యవసాయ బోర్డులకు పాసిటర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని సూచించారు. వ్యవసాయ క్షత్రాలకు విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తక్షణమే సమాచారాన్ని తమకు చేరవేయాలని కోరారు.ఎలాంటి విద్యుత్ మరమ్మతులకైనా సొంతంగా ప్రయత్నించవద్దని, స్థానిక సిబ్బంది సహకారం తీసుకోవాలని కోరారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అందించేందుకు పొలంబాట నిర్వహించి విద్యుత్తు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజా బాట వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ాణజు లక్ష్మణ్, కొండలుపల్లి సర్పంచ్ స్వప్న నరేష్ ఉపసర్పంచ్ నాగరాజు, లైన్ మెన్, అసిస్టెంట్ లైన్ మెన్ రంగనాథ స్వామి, శ్రీనివాస్, వెంకన్న , . ప్రతాప్ రెడ్డి. రమేష్. సంజీవరెడ్డి. రామచంద్రు. వీరాస్వమి. సాంబయ్య. సంపత్. రాజిరెడ్డి పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com